జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏడ్యూటీకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ | గురువారం 5 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 42 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 26 రకాల వివరాలతో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

- అసెంబ్లీ చాంబర్‌లో ఎఫ్‌బీఎంఎస్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష
- వివిధ శాఖల నుంచి సమాచారాన్ని సమీకృతం చేయాలని సూచన
- ఏప్రిల్ 30 నాటికి 90 శాతం డేటాబేస్ సిద్ధం చేయనున్న అధికారులు
- 26 రకాల అంశాలతో పకడ్బందీగా డేటాబేస్ రూపొందించాలన్న సీఎం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ
- "వైకాపా హయాంలో ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు
- గత ప్రభుత్వంలో యువత పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లిన పరిస్థితి
- 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి దానిపై ఓ కమిటీని కూడా నియమించాం



అమరావతి

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఒకే గొడుగు కిందకు తెచ్చేలా రూపొందిస్తున్న 'ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' (ఎఫ్ బీఎంఎస్)పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా అసెంబ్లీలోని తన చాంబర్‌లో అధికారులతో ఆయన కీలక సమీక్ష నిర్వహించారు. ఫ్యామిలీ ఐడీ, ఆధార్, రైస్ కార్డ్, మొబైల్ నెంబర్, విద్యార్హతలు, వృత్తి, చిరునామా, వ్యవసాయ భూమి, ఇతర ఆస్తుల వివరాలు వంటి మొత్తం 26 రకాల అంశాలతో పకడ్బందీగా డేటాబేస్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ డేటాబేస్ రూపకల్పన కోసం ఎస్‌జీఎస్‌డబ్ల్యూ, డిస్కమ్స్, పురపాలక శాఖ, వెబ్‌ల్యాండ్, వాహన్, హెచ్‌ఆర్ఎంఎస్, - మిగతా 3లో



## ఈ ఎన్నికల్లో విజిల్ మారుమోగుతుంది

- ఐపీఎల్‌లో సీఎస్‌కేకు విజిల్ వేస్తే ఎన్నికల్లో టీవీకే విజిల్‌కు ఓటేస్తారు
- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు తనకు భావోద్వేగమన్న నటుడు విజయ్
- మిగతా పార్టీలకు సాధారణ ఎన్నిక అని వ్యాఖ్య



## 'రాజ్యసభ' బరిలో హేమాహేమీలు

- అభ్యర్థుల జాబితాను ఖరారు చేసిన బీజేపీ
- మహారాష్ట్ర నుంచి ఖాళీ అవుతున్న ఏడు స్థానాలకు గాను బరిలోకి నలుగురు కీలక నేతలు
- 16న జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ తన పట్టును నిరూపించుకునే దిశగా అడుగులు



వర్సిటీలను బంధుగణంతో నింపేసి

## భ్రష్టుపట్టించారు

- ప్రభుత్వ బడిలోని విద్యార్థిని సొంత బిడ్డలా భావించాలన్న నారా లోకేశ్
- జీవో 117తో గత పాలకులు విద్యావ్యవస్థను కుప్పకూల్చారని ఆగ్రహం
- యూనివర్సిటీల వీసీలుగా బంధువులు, అర్హత లేనివారేనని ఆరోపణలు
- టీచర్లను వైన్ షాపుల కాపలాకు వాడిన దుస్థితి గతానిది అంటూ విమర్శలు
- త్వరలో మెగా డీఎస్సీ తరహాలో అధ్యాపక పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటన

అమరావతి

ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలిపేలా 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్'ను ప్రపంచానికి చాటుదామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. శాసనసభలో విద్యాశాఖ బడ్జెట్ డిమాండ్ల ప్రతిపాదనల సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో జరిగిన విధ్వంసం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను సవివరంగా వెల్లడించారు. రాజకీయాలకు - మిగతా 3లో



## మరో నాలుగైదు వారాలు ఈ యుద్ధం కొనసాగవచ్చు

- రక్షణ రంగ కాంట్రాక్టర్లతో డొనాల్డ్ ట్రంప్ ఎమర్జెన్సీ మీటింగ్!
- రెండు రోజుల్లో అత్యవసర సమావేశం ఉండే అవకాశం
- ఇరాన్‌తో యుద్ధం కారణంగా తగ్గుతున్న క్షిపణులు, ఆయుధ సామాగ్రి
- ఆయుధ ఉత్పత్తిని త్వరితగతిన పెంచే అంశంపై చర్చించనున్న ట్రంప్



## పర్షియన్ గల్ఫ్, ఒమన్ ప్రాంతాల్లో చిక్కుకున్న భారత నౌకలు

- సముద్ర మార్గాల్లో చిక్కుకుపోయిన 37 భారత నౌకలు, 1,109 మంది నావికులు
- పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు
- హర్మూజ్ జలసంధి మూసివేత



## రాజ్యసభకు నితీశ్ కుమార్?

- నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లనున్నారా?
- నితీశ్ కుమార్ రేపు రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేయనున్నారని కథనాలు
- రాజ్యసభకు ఎన్నికయ్యాక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తారని ఊహాగానాలు
- కుమారుడు నిశాంత్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తారని కథనాలు

## భారత్ గ్లోబల్ పవర్‌గా ఎదగకుండా చేయడానికే



- అమెరికా అగ్రరాజ్య హోదాను నిలుపుకోవడానికి ప్రపంచ ఘర్షణలను ప్రోత్సహిస్తోంది
- 'సమీప భవిష్యత్తులో ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన దేశాలుగా భారత్, చైనా, రష్యా, అమెరికా ఉంటాయి
- అయితే, భారత్ లేదా చైనా తనతో పాటు సమాన శక్తులుగా ఎదగడాన్ని అమెరికా జీర్ణించుకోదు.
- ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయ ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహి (ఖమేనీ ప్రతినిధి)



## పశ్చిమాసియా యుద్ధంలోకి పాకిస్థాన్!



## హిందుత్వం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

- నీ జీవితంలో నీ భార్యతో కలిసి తిరుమలకు రాలేవు.. ఎందుకంటే!
- జగన్‌పై బీఆర్ నాయుడు ఫైర్
- అన్యమతస్తుల తొలగింపు నిర్ణయంతోనే తనపై కుట్రలు చేస్తున్నారని ఆరోపణ
- జగన్ భార్యతో కలిసి తిరుమలకు వస్తేనే జనం నమ్ముతారని స్పష్టీకరణ

అమరావతి

వైసీపీ అధినేత జగన్ పై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆయన జగన్‌ను ప్రశ్నిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. హిందుత్వం గురించి గానీ, శ్రీవారి గురించి గానీ మాట్లాడే నైతిక అర్హత - మిగతా 3లో

# మండలిలో యుద్ధం!

- మండలిని కుదిపేసిన తిరుమల కల్తీ నెయ్యి
- అధికార, విపక్షాల మధ్య తీవ్ర మాటల యుద్ధం
- శాసనమండలిని కుదిపేసిన తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి అంశం
- ప్రకటన తర్వాత చర్చ చేపట్టాలని ఛైర్మన్‌కు వినతి
- ప్రకటన లేకుండానే చర్చ చేపడతామనడంపై సభ్యుల మధ్య వాదోపవాదాలు
- భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించవద్దు



అమరావతి

తిరుమల లడ్డూ కల్తీ అంశంపై శాసన మండలి దద్దరిల్లింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో తిరుమలలో నెయ్యి కల్తీనే జరగలేదని వైఎస్సార్సీపీ సభ్యులు వెనకేసుకు రాగా మంత్రులు దీటుగా తిప్పి కొట్టారు. నెయ్యి కల్తీకి ముమ్మాటికీ వైఎస్సార్సీపీ పాపమేనని మంత్రులు మండిపడ్డారు. పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభలో గందరగోళం నెలకొంది. జగన్ సహా ఇతర నేతలపై కూటమి నేతలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. జగన్ క్రిష్టియన్ అంటూ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపగా వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళనతో సభ రేపటికి వాయిదా పడింది. తీవ్ర గందరగోళం, వాడీవేడీ వాదనలు, ఛైర్మన్ తీరుపై మంత్రులు, కూటమి సభ్యుల అభ్యంతరాలతో కల్తీ నెయ్యి అంశంపై శాసన మండలిలో - మిగతా 3లో

# వర్సిటీలను బంధుగణంతో నింపేసి భ్రష్టుపట్టించారు

-మొదటిపేజీ తరువాయి

అతీతంగా ప్రజాప్రతినిధులందరూ ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని, వాటి బలోపేతానికి కృషి చేయాలని కోరారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో విద్యాశాఖలో కోలుకోలేని విధ్వంసం జరిగిందని లోకేశ్ తీవ్ర విమర్శలు చేశారు. అనాలోచితంగా తీసుకొచ్చిన జీవో 117 వల్ల ప్రభుత్వ పాఠశాలలు తీవ్రంగా నష్టపోయాయని, వ్యవస్థ మొత్తం కుప్పకూలిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో ఏకంగా 10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని గణాంకాలతో సహా వివరించారు. డ్రాప్ బాక్సుల విధానాన్ని దుర్వినియోగం చేసి, సుమారు 3 లక్షల మంది పిల్లల పేర్లతో మధ్యాహ్న భోజనం, కిట్ల నిధులను డ్రా చేసుకున్నారని ఆరోపించారు. కేవలం నంబర్లను మేనేజ్ చేయడానికే గత పాలకులు పరిమితమయ్యారని మండిపడ్డారు.

**అధఃపాతాళానికి పడిపోయిన ప్రమాణాలు**

గత ప్రభుత్వ చర్యల వల్ల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు (లెర్నింగ్ అవుట్ కమ్స్) దారుణంగా పడిపోయాయని మంత్రి తెలిపారు. 2018లో 5వ తరగతి పిల్లలు గ్రేడ్-2 తెలుగును 57 శాతం మంది అర్థం చేసుకోగలిగితే, గత ప్రభుత్వంలో అది 37 శాతానికి పడిపోయిందన్నారు. నేషనల్ ఎచీవ్ మెంట్ సర్వేలో 3వ తరగతి లాంగ్వేజ్ విభాగంలో ఏపీ 1వ ర్యాంకు నుంచి 27వ ర్యాంకుకు, మ్యాథ్స్ లో 5వ ర్యాంకు నుంచి 21వ ర్యాంకుకు పడిపోవడం గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఉపాధ్యాయులను వైన్ షాపుల వద్ద కాపలాకు పెట్టి అవమానించారని, ఐదేళ్లలో ఒక్క టీచర్



పోస్టు కూడా భర్తీ చేయలేదని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**యూనివర్సిటీల్లో బంధుగణం - అక్రమ నియామకాలు**

విశ్వవిద్యాలయాలను గత ప్రభుత్వం రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చిందని మంత్రి ధ్వజమెత్తారు. వర్సిటీల్లో ఫ్యాకల్టీ నియామకాలను గాలికొదిలేసి, వీసీలుగా బంధువులను, అర్హత లేనివారిని నియమించి భ్రష్టుపట్టించారని విమర్శించారు. ఏయూ వీసీగా ప్రసాదరెడ్డిని నియమించి విద్యార్థులను రోడ్లపై నిలబెట్టారని, అర్హత లేకపోయినా మాజీ సీఎం బంధువు సుందరవల్లిని ఎస్వీయూ రెక్టార్ గా, విక్రమ సింహపురి వర్సిటీ వీసీగా నియమించారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి వంటి బంధువర్గానికి పదవులు కట్టబెట్టారని పేర్లతో సహా బయటపెట్టారు. వర్సిటీల్లో విగ్రహాలు పెట్టి, ఫ్లెక్సీలు కట్టి పవిత్రతను దెబ్బతీశారన్నారు. అంతేకాకుండా రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టి వెళ్లిపోయారని తెలిపారు.

**సంస్కరణల బాటలో ప్రజాప్రభుత్వం**

కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖలో ప్రక్షాళన మొదలైందని లోకేశ్ తెలిపారు. జీవో 117 రద్దు చేసి, సింగిల్ టీచర్ విధానానికి స్వస్తి పలికామన్నారు. కేవలం 150 రోజుల్లోనే మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల పోస్టుల భర్తీ చేపట్టామని గుర్తుచేశారు. మరోవైపు యూనివర్సిటీల్లోని న్యాయపరమైన చిక్కులను 90 రోజుల్లో తొలగించి, త్వరలోనే అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించారు. స్కూల్ కిట్స్, చిక్కీ, గుడ్ల సరఫరాలో అవినీతిని అరికట్టి రూ.1,000 కోట్లు ఆదా చేస్తున్నామని, ఈ నిధులను విద్యార్థుల సంక్షేమమేకే వెచ్చిస్తామని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యేలకు పిలుపు - టెక్నాలజీ వినియోగం**

ప్రతి ఎమ్మెల్యే తమ పరిధిలోని రెండు పాఠశాలలను దత్తత తీసుకోవాలని, ప్రతి వారం స్కూళ్లను సందర్శించి ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని మంత్రి కోరారు. పిల్లల్లో 'పాసివ్ లెర్నింగ్' నుంచి 'యాక్టివ్ లెర్నింగ్' వైపు మార్పు తెచ్చేందుకు 'క్లిక్కర్ టెక్నాలజీ'ని ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు. అమరావతిలో ప్రపంచస్థాయి సెంట్రల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకోసం శోభా రియాలిటీ సంస్థ రూ.100 కోట్లు విరాళం అందించిందని సభకు తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు గారి సలహాలతో పిల్లల్లో నైతిక విలువలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని, అందరం కలిసి ఏపీని విద్యాహబ్‌గా మారుద్దామని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

## 26 రకాల వివరాలతో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

-మొదటిపేజీ తరువాయి

పంచాయతీరాజ్, మార్క్‌ఫెడ్ వంటి వివిధ ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని సేకరించి ఇందులో పొందుపరచాలని సీఎం సూచించారు. ప్రస్తుతం 82 శాతం సమాచారం సిద్ధంగా ఉందని, వచ్చే ఏప్రిల్ 30 నాటికి 90 శాతం డేటాబేస్ పూర్తిచేస్తామని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి.. ప్రభుత్వంలోని అన్ని శాఖల వద్ద ఉన్న డేటాను సమీకృతం చేయడం ద్వారానే సమాచారంలో కచ్చితత్వం పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 'ఫ్యామిలీ కార్డు' అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, దీనికి అనుగుణంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ**

వైకాపా హయాంలో అనేక కంపెనీలను తరిమేశారని సీఎం చంద్రబాబు అన్నారు. జాకీ, లులు, అమర్‌రాజా, ఫ్రాంక్లిన్, టెంపుల్‌టన్ కంపెనీలను వెళ్లగొట్టారని తెలిపారు. పెట్టుబడులు, మౌలిక వసతులు, ఉద్యోగాల కల్పన అంశంపై శాసనసభలో సీఎం ప్రసంగించారు. "వైకాపా హయాంలో ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు. గత ప్రభుత్వంలో యువత పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లిన పరిస్థితి. ఎవరికీ నైపుణ్యాలను కల్పించలేకపోయారు. 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి దానిపై ఓ కమిటీని కూడా నియమించాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే చిరునామా ఏపీ ఉండేది. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ మారింది. 26 పాలసీలతో వేగంగా పెట్టుబడులకు అనుమతులు ఇస్తున్నాం. పర్యాటకానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు కూడా ఏర్పాటు చేస్తున్నాం. అలాగే పారిశ్రామిక ప్రోత్సాహకాలను కూడా రూ.210 కోట్ల మేర విడుదల చేశాం" "ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వాటిద్వారా 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఎంఎస్ఎంఈలో 2.48 లక్షల మందికి, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 1.46 లక్షలు, పరిశ్రమల్లో 95 వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ 64 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. మెగా డీఎస్సీ, పోలీసు కానిస్టేబుళ్లు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు 30,500 మందికి వచ్చాయి. మొత్తంగా 6.28 లక్షల మందికి ఉద్యోగాల కల్పన ఇప్పటి వరకూ జరిగింది. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ జోన్స్‌తో అభివృద్ధి చేస్తున్నాం. 2047కు 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ తయారవుతుంది" అని చంద్రబాబు అన్నారు.

# హిందుత్వం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

-మొదటిపేజీ తరువాయి

జగన్‌కు లేదని ఆయన స్పష్టం చేశారు. ఇది జగమెరిగిన సత్యం అంటూ ఈ మేరకు ట్వీట్ చేశారు. "హిందుత్వం గురించి మాట్లాడే అర్హత నీకు లేదు. దేవదేవుడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి గురించి నువ్వు మాట్లాడతావా జగన్..? ఆయన పేరు ఉచ్చరించే అర్హత, నైతికత నీకుందా? హిందూ వ్యతిరేకి అయిన నువ్వు సీఎంగా ఉన్నావనే కదా నీ అనుచరులకి ధైర్యం..! అందుకే వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డి రెచ్చిపోయి హిందూ మత ఔన్నత్యాన్ని మంటగలిపారు. ఒక పథకం ప్రకారం తిరుమల కొండపై యథేచ్ఛగా అన్యమత ప్రచారం చేశారు. అన్యమతస్తుడవైన నువ్వు ఇప్పటివరకు దేవదేవునిపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదు? సీఎంగా ఉండగా నీ భార్యతో కలిసి గుడికి వచ్చి పట్టు వస్త్రాలిచ్చావా?... రాలేదే! నీ జీవితంలో నీ



భార్యతో కలిసి తిరుమలకు రాలేవు.. ఎందుకంటే మీ ఇద్దరూ నమ్మేది ఏసుప్రభువునే కానీ, శ్రీ వేంకటేశ్వర స్వామిని కాదు కాబట్టి... ఇది ఒప్పుకో జగన్! నేను ఛైర్మన్ అయ్యాక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు టీటీడీని ప్రక్షాళన చేస్తున్నాం. నీ అండతో నీ బాబాయ్, భూమన చేసిన అవినీతి, అక్రమాలు బయట పడుతున్నాయనే నీ బాధంతా! టీటీడీలో అన్యమతస్తులు ఉండరాదని నేను నిర్ణయం తీసుకున్న నాడే నాపై పథకం ప్రకారం కుట్రలు ప్రారంభించావు. అందులో భాగంగానే కదా నాపై డీప్ ఫేక్ వీడియోలు సృష్టించి తిరుమల ప్రతిష్ఠ దెబ్బతీయాలని చూశావు. శ్రీ వేంకటేశ్వర స్వామిని ఇంటిదైవంగా పూజించే చంద్రబాబుకు దేవదేవునిపై భక్తి లేదంటావా? చంద్రబాబు భార్యతో తిరుమలకు వస్తారు. నువ్వు హిందువువే అయితే భార్యతో తిరుమలకు రా...! అప్పుడు నిన్ను నమ్ముతారు. కానీ నువ్వు సతీసమేతంగా రాలేవు... నిన్ను ఎవ్వరూ నమ్మరు జగన్!" అంటూ బీఆర్ నాయుడు నిప్పులు చెరిగారు.

## మండలిలో యుద్ధం!

-మొదటిపేజీ తరువాయి

చర్చ రచ్చగా మారింది. తొలుత ప్రశ్నోత్తరాలు ముగిశాక కల్తీ నెయ్యిపై చర్చ చేపడుతున్నట్లు ఛైర్మన్ మోషేనురాజు ప్రకటించారు. అయితే ముందుగా ప్రభుత్వం తరపున సంబంధిత మంత్రి ప్రకటన చేస్తారని తర్వాత చర్చను ప్రారంభించాలని మంత్రులు ఛైర్మన్‌ను కోరారు. అందుకు ఛైర్మన్ అంగీకరించలేదు. నేరుగా చర్చ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఛైర్మన్ నిర్ణయాన్ని తప్పుపట్టిన మంత్రులు దుస్సంప్రదాయానికి తెరలేపొద్దని, సంప్రదాయాలకు తిలోదకాలు ఇవ్వొద్దని తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య సంవాదం నడిచింది.

వైవీ సుబ్బారెడ్డి స్వయంగా ఒప్పుకున్నారు: చర్చకే అధికార పార్టీ అంగీకరించడంతో నిర్ణీత సమయాన్ని కేటాయించి చర్చను ప్రారంభించారు. తొలుత వైఎస్సార్సీపీ నుంచి మాట్లాడిన పర్వత రెడ్డి చంద్రశేఖర రెడ్డి చేసిన పలు ఆరోపణలను మంత్రులు దీటుగా తిప్పికొట్టారు. నెయ్యిలో, జంతు కొవ్వు ఉండొచ్చు లేదా ఆవు బలహీనంగా ఉన్నప్పుడు ఇలా జరగవచ్చని ఎన్డీడీబీ నివేదికలో చెప్పిందని చంద్రశేఖరరెడ్డి అన్నారు. లడ్డూలో జంతు కొవ్వు కలిసిందని చంద్రబాబు అసత్యాలు చెప్పారని ఆరోపించగా మంత్రి పయ్యావుల కేశవ్ ఖండించారు. ఎన్డీడీబీ నివేదికలో జంతుకొవ్వులు కలిశాయని స్పష్టంగా ఉందన్న మంత్రి కల్తీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి స్వయంగా ఒప్పుకున్నారన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించవద్దని సూచించారు. తిరుమల శ్రీవారిపై జగన్‌కు నమ్మకం లేదని కనీసం అఫిడవిట్?లో సంతకం పెట్టలేదన్నారు. ప్రజలు చెప్పులతో కొడతారని సంబంధం లేని అంశాలు ప్రస్తావిస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. సంగం డెయిరీపై చేసిన ఆరోపణలను మంత్రి అనగాని తిప్పికొట్టారు. అనంతరం చర్చలో మాట్లాడిన ప్రభుత్వ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ వైఎస్సార్సీపీ ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. నెయ్యి సరఫరా నిబంధనలు సడలించి అక్రమాలకు పాల్పడింది వైఎస్సార్సీపీ ప్రభుత్వమేనని వైఎస్సార్సీపీ హయాంలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు, వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, టెండర్ నిబంధనలు మార్చుతూ అప్పటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సంతకం చేశారన్నారు. నెయ్యి కల్తీ జరిగిందని జంతు కొవ్వు కలిసిందని ఎన్డీడీబీ స్పష్టంగా నివేదిక ఇచ్చిందని, భయంకరమైన యాసిడ్?లతోసహా జంతు కొవ్వు కలిసిందని నివేదికలో ఇచ్చినట్లు తెలిపారు. ఆర్గనైజ్డ్ క్రైం చేసి జగన్, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి బుకాయిస్తున్నారని అన్నారు. ఇది కుంభకోణమే కాదు హిందూత్వంపై దాడి అని ధ్వజమెత్తారు. అలానే వైఎస్సార్సీపీ నాయకులు హెరిటేజ్ సంస్థకు కచ్చితంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**దేవుడు మిమ్మల్ని వదలి పెట్టరు:**

ఈ క్రమంలో చర్చలో మాట్లాడిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ మాధవరావు చేసిన ఆరోపణలపై మంత్రులు మండిపడ్డారు. కల్తీ జరగలేదని సిట్ నివేదికలో తెలిపిందని, నాణ్యత లోపాన్ని పట్టుకుని కల్తీ అని మాట్లాడుతున్నారన్న మాధవరావు ఆదాయం కోసమే తిరుమల కల్తీ అంశాన్ని వాడుకుంటున్నారని అన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో నెయ్యి కల్తీ జరిగినట్లు ఏ భక్తుడూ ఫిర్యాదు చేయలేదన్న మాధవరావు వ్యాఖ్యలను మంత్రులు తిప్పికొట్టారు. కల్తీ జరగలేదని చెప్పేందుకు వైఎస్సార్సీపీ సభ్యులకు సిగ్గుపడాలని మంత్రి లోకేశ్ మండిపడ్డారు. దేవుడిపై నమ్మకం ఉందని డిక్లరేషన్?పై జగన్ కనీసం సంతకం పెట్టలేదని తెలిపారు. లడ్డూలో అసలు కల్తీ జరగలేదని చెబుతున్నారని దేవుడు మిమ్మల్ని వదలి పెట్టరని లోకేశ్ అన్నారు. విపక్షం చేసిన ఆరోపణలపై దీటుగా సమాధానం ఇచ్చే క్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు సభలో దుమారం రేపాయి. వైఎస్సార్సీపీ సభ్యులు వ్యవహరిస్తున్న తీరు బాధ కలిగిస్తోందని అన్నారు. మండలి ఛైర్మన్, జగన్ క్రిస్టియన్లు అని మంత్రి వ్యాఖ్యానించడంపై సభలో తీవ్ర గందరగోళం రేగింది. మంత్రి వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపిన ఛైర్మన్ కొయ్యె మోషేన్ రాజు తాను క్రిస్టియన్ కాదు హిందువుని ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఛైర్మన్ హిందువునని ఒప్పుకున్నందుకు తాను చేసిన మాటలు వెనక్కి తీసుకుంటున్నట్లు మంత్రి అచ్చెన్న తెలిపారు. అయితే ఈ వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని వైఎస్సార్సీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. పోడియం చుట్టు ముట్టి నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు.

సభ్యుల ఆందోళన మద్యే మాట్లాడిన సోము వీర్రాజు కల్తీ నెయ్యిపై గత ప్రభుత్వ వైఖరిని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ వారంతా హిందువులకు, శ్రీవారికి అపకారం చేశారని మండిపడ్డారు. ఈ క్రమంలో సోమువీర్రాజు మాట్లాడుతుండగా పదేపదే వైఎస్సార్సీపీ సభ్యులు అడ్డుపడ్డారు. దీంతో సభను ఛైర్మన్ గురువారానికి వాయిదా వేశారు.

# ఉగాదికి ఏం జరగుతుంది

**విజయవాడ :** ఏపీలో కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న తరుణంలో సమూల మార్పులు తీసుకురావాలని భావిస్తోంది. ముఖ్యంగా పాలనలో విప్లవాత్మక మార్పులు ప్రారంభించాలని చూస్తోంది. అందులో భాగంగా ఒక కొత్త మంత్రిత్వ శాఖను తెరపైకి తెస్తోంది. సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అనే కొత్త శాఖ రానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ శాఖ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దగ్గరే ఉంది. అయితే దీని పేరిట ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి ఒక మంత్రికి బాధ్యతలు కట్టబెట్టె అవకాశం ఉంది. అయితే ఈ ఒక్క శాఖ కోసం మంత్రివర్గ విస్తరణ చేపడతారా? లేకుంటే భారీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. రేపు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ ఉంది. ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణకు సంబంధించి కీలక నిర్ణయం దిశగా అడుగులు వేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. మార్చి 7 వరకు కొనసాగనున్నాయి. తరువాత మంత్రివర్గ విస్తరణ పై ఒక క్లారిటీ రానుంది. కానీ అసెంబ్లీ లాబీల తో పాటు ఎమ్మెల్యేలు ఒకచోటకు చేరే క్రమంలో దీనిపైనే చర్చ నడుస్తోంది. ప్రముఖంగా ఓ ఐదుగురు పేర్లు వినిపిస్తున్నాయి. అయితే సమూల ప్రక్షాళన ఉంటుందన్న ప్రచారం మాత్రం నడుస్తోంది. టిడిపి నుంచి చాలామంది మంత్రులను తొలగించి కొత్త వారికి అవకాశం ఇస్తారని తెలుస్తోంది. అయితే ఇప్పటికే మెగా బ్రదర్ నాగబాబు కు మంత్రి పదవి ఖాయమని ఏనాడో తేలిపోయింది. అయితే కొత్తగా ఏర్పాటు చేసే సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ శాఖను ఆయనకు అప్పగించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమావేశం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. హోలీ రోజున ఈ ఇద్దరు లంచ్ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడానికి గల కారణాలపై అనేక రకాలుగా చర్చ జరుగుతుంది. కేవలం నామినేటెడ్ పోస్టులు, పాలనాపరమైన



విషయాలపై చర్చించడానికి ఈ భేటీ జరిగిందని ఎవరూ అనుకోవడం లేదు. బలమైన కారణం ఉంటుందనే భావిస్తున్నారు. తిరుమల లడ్డూ వ్యవహారం ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందని సొంత పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు. అనవసరంగా లడ్డూను పొడిగించి దానిని తెగే వరకూ టీడీపీ నాయకత్వమే లాగుతున్నారని సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు తాజాగా తిరుమలకు సంబంధించిన అనేక విషయాలు సోషల్ మీడియాలో నెట్టింట్ కనిపించడం, దానిపై ఎవరూ ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో అది కూడా తమ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని భావిస్తున్నారు. అందుకోసమే ప్రధానంగా ఈ సమావేశం జరుగుతుందని తెలిసింది. ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తారని, ప్రజల్లోకి మాత్రం కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుందన్న అభిప్రాయం కూడా నేతల్లో కలుగుతుంది. అనవసరంగా రాద్ధాంతం చేయకుండా దీనికి ఫుల్ స్టాప్ ఎలా పెట్టాలి? ఎండ్ కు ఎలా తీసుకెళ్లాలన్న దానిపైనే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల మధ్య చర్చ జరిగే అవకాశముందని పార్టీ నేతలు చెబుతున్నారు. కూటమిలోని టీడీపీ, జనసేన ప్రజాప్రతినిధులు చాలా జాగ్రత్తగా ఉండాలని, ప్రధానంగా వివాహేతర సంబంధాల విషయాలు కూటమి ప్రభుత్వాన్ని ఇబ్బందికరంగా మారాయి. ఇటీవల రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను లక్ష్యంగా చేసుకోవడంతో పాటు తాజాగా మరొక దేవస్థానం కమిటీ ఛైర్మన్ పై కూడా ఆరోపణలు చేయడం పార్టీ ప్రతిష్ట మంటగలుస్తుందని, ఇటువంటి విషయాలు ప్రజల్లోకి వేగంగా, తొందరగా చొచ్చుకు వెళతాయని అందుకే దీనిపై ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై పవన్, చంద్రబాబు నాయుడులు చర్చించినట్లు సమాచారం. అయితే యాక్షన్ తీసుకుంటే ఎలా ఉంటుంది? తీసుకోకుండా దీనిపై ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కూడా చర్చ నడిచినట్లు విశ్వసనీయ సమాచారం. కూటమిలో బీజేపీ నేతల జోలికి వెళ్లే ధైర్యం లేక, జనసేన, టీడీపీ నేతలనే వైసీపీ లక్ష్యంగా చేసుకుందన్న అభిప్రాయం కూడా ఈ భేటీలో వ్యక్తమయినట్లు తెలిసింది

# తమిళనాడుపై రోజా ఫోకస్

**తిరుపతి :** ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా గుర్తింపు పొందిన రోజా ఇప్పుడు తమిళంపై ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తున్నారు. ముఖ్యంగా అక్కడి డీఎంకే అధినేత స్టాలిన్ పుట్టినరోజు వేడుకలకు హాజరై సందడి చేశారు రోజా. డీఎంకేకు మద్దతుగా తన గళం వినిపించారు. సమాజంలో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న స్టాలిన్ సర్కార్ ను మరోసారి ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారుస్టాలిన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను రోజా ఆకాశానికెత్తారు. ముఖ్యంగా తమిళనాడులో మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రతినెలా వారి ఖాతాల్లో నేరుగా వెయ్యి రూపాయలు జమ చేయడం వంటి పథకాలు మహిళా సాధికారతకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఇదే తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీలో మహిళలకు నేరుగా నగదు అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు.తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని రోజా వ్యాఖ్యానించారు. ఇటీవల మహిళల ఖాతాల్లో ఒకేసారి ఐదు వేల రూపాయలు జమ చేయడంతో విపక్ష నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని తాను పూర్తిస్థాయిలో సమర్థిస్తున్నానని, దీనివల్ల కూలి పనులకు వెళ్లే పేద మహిళలకు, విద్యార్థులకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇంతటి గొప్ప మనసున్న నాయకుడిని తమిళ ప్రజలు భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించుకోవాలని, సంక్షేమ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధికి ప్రతిఫలంగా స్టాలిన్‌కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒకవైపు ఏపీ రాజకీయాల్లో చురుగ్గా ఉంటూనే, తమిళ గడ్డపై డీఎంకే తరపున రోజా గళం విప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.యస్సార్ కాంగ్రెస్ పార్టీ తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా నిలవాలని చూస్తోంది. ఎందుకంటే తమిళనాడులో తెలుగు ప్రజలు అధికం. ఆపై రాయలసీమకు దగ్గరగా ఉంటుంది తమిళనాడు. ఈ క్రమంలో మరికొద్ది రోజుల్లో జరిగే ఎన్నికల్లో స్టాలిన్ పార్టీ గెలవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా కోరుకుంటుంది. కరుణానిధి ఉండే సమయంలో చంద్రబాబుతో ఆయనకు మంచి సంబంధాలు ఉండేవి. స్టాలిన్ విషయానికి వస్తే చంద్రబాబుతో మంచి సంబంధాలే కానీ.. కేంద్రంలో బిజెపితో టిడిపి ఉండడంతో స్టాలిన్ స్నేహానికి అడ్డంకిగా మారింది. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డితో మంచి సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు స్టాలిన్. ఈ నేపథ్యంలో తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం.బలం పెంచుకోవాలనుకుంటున్న బిజెపి.. తమిళనాడులో బలం పెంచుకోవాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు షేర్ పెరిగింది ఆ పార్టీకి. సీట్ల పరంగా ఒక్కటి కూడా రాకపోయినా ఓట్ల పరంగా మాత్రం మెరుగుపడింది. అందుకే ఈసారి మిత్రులతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఎట్టి పరిస్థితుల్లో అధికార పార్టీకి ధీటుగా నిలబడాలని చూస్తోంది. ఏ అవకాశాన్ని జారవిడుచుకోవడం లేదు.. ఇటువంటి పరిస్థితుల్లో ఆచితూచి వ్యవహరిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఏపీలో కూటమిపై విమర్శలు చేస్తుందే తప్ప.. కేంద్ర బిజెపిని పల్లెత్తు మాట అనడం లేదు. అయితే ఇప్పుడు తమిళనాడులో వైసిపి తీసుకున్న స్టాండ్ తో బిజెపి ఎలాంటి చర్యలకు దిగుతుందో చూడాలి. అయితే ఇప్పటివరకు కేంద్ర బిజెపి విషయంలో వైసీపీ సానుకూల నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. లోక్సభ స్పీకర్ ఎంపిక నుంచి పార్లమెంట్లో ప్రవేశపెట్టి పలు బిల్లుల వరకు మద్దతు తెలిపింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అటువంటిది తమిళనాడులో డీఎంకే కూటమికి మద్దతు అంటే సాహసంతో కూడుకున్న పని. అయితే అది రోజా స్వయంగా తీసుకున్న నిర్ణయమా? పార్టీ తీసుకున్న నిర్ణయమా? అన్నది తెలియాల్సి ఉంది. ఒకవేళ రోజా సొంతంగా నిర్ణయం తీసుకుంటే మాత్రం వైసీపీని ఇరకాటంలో పెట్టినట్టే..

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ -2 న్యామతుల్లా





**చాగలమర్రి మార్చి 04 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి మండలం నగళ్లపాడు మండల ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ-2 న్యామతుల్లా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల హాజరు పట్టి, పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. నిర్దేశిత మెనూ ప్రకారం వంటకాలు చేయాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ దావూద్, ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణలో యువత భాగస్వాములు కావాలి



**గుంతకల్లు మార్చి 4 ప్రజా జ్యోతి :** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని వక్తలు అన్నారు. బుధవారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామీ డిగ్రీ కళాశాలలో, కళాశాల ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల నివారణకై జాగృతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల నివారణలో యువత భాగస్వాములు కావాలన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్తును అందించాలన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలన్నారు. మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని,కొందరు మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి సమాజంలో యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.మత్తు పదార్థాలు వాడకం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు, వాటి వలన కలిగే అనర్థాల గురించి బయో టెక్నాలజీ విద్యార్థులు రుక్మిణి, వైష్ణవి, తేజస్విని,ప్రియాంక, గౌసియా ప్రసంగాలు, ప్రదర్శనల ద్వారా వివరించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నివారణకు భాగస్వాములు అవుతామని అధ్యాపకులు, విద్యార్థులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వరప్రసాద్,టి వెంకటరమణ, బసెట్టి క్రిష్టయ్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత సంఘం నేత మరియు గుర్రం జాషువా అభ్యుదయ కళామండలి అధ్యక్షులు ఎన్ ఆంథోని ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరం

ఆంథోనీ మృతికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవెల్ స్వామి దాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జయరాం మాదిగ





**గుంతకల్లు మార్చి 4 ప్రజా జ్యోతి :** దళిత సంఘం నేత మరియు గుర్రం జాషువా అభ్యుదయ కళామండలి అధ్యక్షులు ఎన్.ఆంథోని ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరం ఆయన మృతికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవెల్ స్వామి దాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జయరాం మాదిగ, రాంబాబు మాదిగ, ప్రభాకర్ మాదిగ పాల్గొని ఆయన మృతికి నివాళులర్పించడం జరిగింది. నల్ల బోతుల ఆంటోని ఆకస్మికంగా మరణించడం సంఘానికి, కుటుంబానికి తీరంలోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబా నికి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలుపుచున్నాము., ఆయన కుటుంబానికి మాదిగ దండోరా రాష్ట్ర కమిటీ అండగా ఉంటుం దని తెలియ చున్నాము. జోహార్ నల్లబోతుల ఆంథోని జోహార్ జోహార్.

## శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ మరియు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహణ






### ముఖ్య అతిథిగా హాజరైన రాయచోటి ఎస్డిపిఓ ఎం.ఆర్ కృష్ణమోహన్

**రాయచోటి మార్చి 04 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో, ఎన్.ఎస్.ఎస్ విభాగపు ఆధ్వర్యంలో బుధవారం నాడు ర్యాగింగ్ మరియు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటి ఎస్టిపిఓ ఎం ఆర్ కృష్ణమోహన్ హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని, ర్యాగింగ్ రహిత వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ర్యాగింగ్ కార్యక్రమాలకు పాల్పడితే పోలీసు శాఖ కేసులు నమోదు చేసి తద్వారా యువత విద్య,ఉద్యోగ ఉపాధి అవకాశాలకు శాశ్వతంగా దూరమవుతారని తెలియజేశారు. జూనియర్ మరియు సీనియర్ విద్యార్థులు కళాశాలలో సోదరుభావంతో, క్రమశిక్షణతో చదువుపై శ్రద్ధ కనబరిచి సమాజంలో గుర్తింపును సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, గంజా, కొకైన్, హెరాయిన్, గుట్కా ,పొగాకు ,ఆల్కాహాల్ వంటి మత్తు పదార్థాలు సేవించడం వలన అనారోగ్యానికి గురై బరువు తగ్గడం, ఆందోళనకు గురికావడం, ఏకాగ్రత కోల్పోవడం, ఆకలి మందగించడం, వంటి దుష్ప్రభావాలకు గురి అవుతారని వివరించారు .మత్తు పదార్థాలకు బానిసైన వారి కేంద్ర నాడీ మండల వ్యవస్థ అదుపుతప్పి అనారోగ్యానికి గురై ఆర్థికంగా, మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురై క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు బలవుతారని వివరించారు .కావున యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపు నిచ్చారు. రాయచోటి అర్బన్ సీఐ బీవీ చలపతి మాట్లాడుతూ ర్యాగింగ్ 1997 ఆక్ట్ ప్రకారం నేరం రుజువైతే ఆరు నెలల నుండి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు ఐదు వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని వివరించారు. కళాశాల ఆవరణలో ర్యాగింగ్ మరియు మత్తు పదార్థాల వినియోగం వలన జరిగే అనర్థాలను విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కోసం దృశ్య రూపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. రాయచోటి ట్రాఫిక్ విభాగపు సిఐ ఎస్ కుల్లాయప్ప మాట్లాడుతూ ర్యాగింగ్ విష సంస్కృతిని ప్రతి విద్యార్థి బహిష్కరించి క్రమశిక్షణతో విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని అభిప్రాయపడ్డారు. మత్తుపదార్థాల వినియోగం వలన రోడ్డు ప్రమాదాలు, క్షణికావేశంలో తీసుకునే ప్రమాదకర నిర్ణయాలు వంటి వాటి వలన యువత భవిష్యత్ ప్రమాదకరంగా మారుతుందని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ మత్తుతో జీవితం చిత్తు అవుతుందని డ్రగ్స్ సేవించడం వలన నేరాలకు పాల్పడడం, స్నేహితులు, బాంధవ్యాలను మరిచి కుంగిపోయి ఆత్మహత్యలకు దారితీస్తుందని వివరించారు. మత్తుపదార్థాల వినియోగ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మరియు వీటి వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలలోని కి తీసుకెళ్లి చైతన్యం కలిగించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ర్యాగింగ్ మరియు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా హాజరైన అతిథులను విశిష్ట అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్త్రీశక్తి కోఆర్డినేటర్ సురేఖ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.నాగేంద్ర, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి సుబహాను, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ా. కరుణాకర్, మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కే. ఇంతియాజ్, మెకానిక్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి శ్రావణ్ ర్యాగింగ్ మరియు డ్రగ్ అబ్యూస్ కమిటీ కన్వీనర్ కె. మురళి ఎన్ ఎస్ ఎస్ విభాగాధిపతి రాజేష్ ,,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## వైసిపి పాలనలో అంతా కల్తీనేబడుగు బలహీనవర్గాలంటేజగన్మోహన్ రెడ్డికి చిన్న చూపు

వైసీపీ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను గుప్పెట్లో పెట్టుకుని టిడిపి నాయకులు పై దాడులు చేయించారు

గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పులు కప్పిపుచ్చుకునేందుకు ప్రతి విషయాన్ని డైవర్షన్ చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు

గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు



**రాయచోటి మార్చి 04 ప్రజా జ్యోతి :** వైసిపి నాయకులు వారి అధినేత జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పులకు దేవుడే తప్పకుండా శిక్ష విధిస్తాడని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.బుధవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూబడుగు బలహీనవర్గాల పట్ల వైసిపి ప్రభుత్వం చిన్న చూపు చూస్తూ వచ్చిందని అభివృద్ధి సంక్షేమంలో పూర్తిగా విస్మరించిందని బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందారు అంటే కేవలం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి వల్లనే అని తెలిపారు అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పరువు తీసేలా జగన్ చర్యలు ఉన్నాయని రాష్ట్ర ప్రయోజనాల కంటే జగన్మోహన్ రెడ్డి గారికి వ్యక్తి ప్రయోజనాలు ముఖ్యమని చెప్పారు జగన్మోహన్ రెడ్డి చేసిన దౌర్జన్యాలకు పెట్టుబడిదారులు పారిపోతే వారిని రప్పించేందుకు గౌరవ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు గారు నిరంతర కృషి చేస్తున్నారని చెప్పారు గల్ఫ్ దేశాల్లో యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో వైసిపి నాయకులు వీటిని కూడా రాజకీయం చేసి చీప్ ట్రిక్స్ చేస్తున్నారని తెలిపారు ప్రవాస ఆంధ్రుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయం చేసేందుకు ఢిల్లీలోని ఏపీ భవన్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ఏపీలో కూడా 24 గంటల కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉన్నదని వీటిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మంత్రి సుభాష్ గారు భరోసా ఇచ్చారని హెల్ప్ లైన్ నెంబర్ 8500027678కు వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారని గల్ఫ్ దేశాల్లో ఉన్న ఆంధ్రుల సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఎన్నార్టీల ద్వారా కూడా తాత్కాలిక వసతి వారికి తగిన భద్రత న్యాయ సహాయం చేసేందుకు కూడా అన్ని రకాలుగా సిద్ధం చేశారని తెలిపారు ప్రజలు చీ కొడతారని వైసీపీ నాయకులు అనేక రకాలు గా డర్టీ పాలిటిక్స్ చేస్తున్నారని లడ్డు నెయ్యిలో జంతుకొవ్వు ఉందని ఎన్డిడిబి రిపోర్ట్ ఇస్తే కూడా నెయ్యి వ్యవహారంలో కల్తీ జరిగిందని వైవి సుబ్బారెడ్డి అంగీకరించినా కూడా ఇవి తప్పు దోవ పట్టించేందుకు ప్రతి విషయంలో కూడా సంబంధం లేని విషయాలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారుఈ సమావేశంలో లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు మదన మరియు టిడిపి నాయకుడు జయరాం రెడ్డి పాల్గొన్నారు

## విద్యుత్ మోటర్ వైర్ల దొంగల ముఠా అరెస్ట్.

### రూ1.15 లక్షల నగదు 15 కేజీల రాగి స్వాధీనం.



**రుద్రవరం మార్చి 04 ప్రజా జ్యోతి న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మరియు ఆళ్లగడ్డ ఎస్డిపిఓ ఆదేశాల మేరకు రుద్రవరం పోలీసులు దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వివిధ మండలాల్లో రైతుల బోర్ల వద్ద విద్యుత్ వైర్లను కట్ చేసి దొంగిలిస్తున్న ఏడుగురు సభ్యుల ముఠాలో నలుగురిని అరెస్ట్ చేసినట్లు సిరివెళ్ల సీఐ డి. రాము వెల్లడించారు. గత కొంతకాలంగా రుద్రవరం, మహానంది, గోస్పాడు, సిరివెళ్ల, ఆళ్లగడ్డ, దొర్నిపాడు మరియు చాగలమర్రి మండలాల్లోని పొలాల్లో పంప్ సెట్ల వైర్లు దొంగతనానికి గురవుతున్నాయి. దీనివల్ల రైతులకు ఆర్థికంగానే కాకుండా, సాగు నీరు అందక పంట నష్టం కూడా వాటిల్లుతోంది. దీనిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో రుద్రవరం శివారులోని హెచ్.పి పెట్రోల్ బంక్ వద్ద నిందితులు ఉన్నారనే సమాచారంతో ఎస్ఐ జయప్ప, ఏఎస్ఐ భూపాల్ రెడ్డి మరియు వారి బృందం దాడులు నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో సిరివెళ్ళకు చెందిన ఇండ్ల నరసింహులు, ఇండ్ల వెంకటేశ్వర్లు,ఇండ్ల రంగయ్య, అహోబిలం కు చెందిన యాట చిన్నయ్య ఉన్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి దాదాపు 15 కిలోల రాగి వైర్లు మరియు గతంలో దొంగిలించిన సొత్తును విక్రయించగా వచ్చిన రూ. 1,15,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈ వైర్లను కొనుగోలు చేస్తున్న సిరివెళ్ల మరియు ఆళ్లగడ్డకు చెందిన గుజరీ షాపుల యజమానులైన షేక్ హుస్సేన్ బాషా, షేక్ మాలిక్ బాషా మరియు షేక్ ఖాదర్ బాషాలను కూడా అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. దొంగలు పగలు పొలాల్లో తిరిగి ఎక్కడెక్కడ మోటార్లు ఉన్నాయో గమనిస్తారని, ఎవరైనా ప్రశ్నిస్తే “పిట్టల కోసం వచ్చాము” అని నమ్మిస్తారని సీఐ హెచ్చరించారు. రైతులు తమ పొలాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమర్థవంతంగా పనిచేసిన ఎస్ఐ జయప్ప మరియు ఇతర పోలీసు సిబ్బందిని ఉన్నత అధికారులు అభినందించినట్లు తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థినులకు ఆత్మరక్షణపై శిక్షణ





**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 04) :** జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల మరియు మోడల్ పాఠశాలల్లో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు విద్యార్థినులకు ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల భద్రత, ఆత్మవిశ్వాసం, స్వీయ రక్షణపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. చిన్న వయసు నుంచే బాలికలకు ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్పడం ద్వారా వారు భవిష్యత్తులో ధైర్యంగా ముందుకు సాగేందుకు ఇది తోడ్పడుతుంది.

**పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమ విశేషాలు :** ప్రాథమిక కరాటే, తైక్వాండో పద్ధతులపై శిక్షణ,అపరిచితుల నుంచి రక్షణ పొందే చిట్కాలు,అత్యవసర సమయంలో ఎలా స్పందించాలి అనే ఆచరణాత్మక ప్రదర్శనలు,మహిళా హెల్ప్‌లైన్ నంబర్లు, చట్టపరమైన హక్కులపై అవగాహన,మానసిక ధైర్యం మరియు శారీరక దృఢత్వంపై మార్గదర్శకాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మహిళా పోలీస్ సిబ్బంది, క్రీడా శిక్షకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని విద్యార్థినులకు ప్రత్యక్ష ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని శిక్షణను ఆసక్తిగా స్వీకరించారు.

**ఆయా పోలీసు అధికారుల సందేశం:** ఆయా పోలీసు అధికారులు మాట్లాడుతూ.., "బాలికలు తమ భద్రత విష యంలో అవగాహన కలిగి ఉండటం సమాజానికి అత్యంత అవసరం. పాఠశాల స్థాయిలోనే ఆత్మరక్షణ శిక్షణ ఇవ్వడం వ ల్ల వారు మరింత ధైర్యంగా ఎదుగుతారు" అని తెలిపారు. మ హిళల భద్రత కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుం టోందని, ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పు తీసుకువస్తాయని పేర్కొన్నారు.

# హెల్మెట్ ధరించండి.. జర్నలిస్టులు ప్రాణాలను కాపాడుకోండి

జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ అభినందనీయం
రవికాంత్ రమణ సేవలు అభినందనీయం
జర్నలిస్టులకు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్
జర్నలిస్టులకు అన్ని విధాల అండగా ఉంటా మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ
ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చా రామలింగా రెడ్డి





**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 04) :** వర్కింగ్ జర్నలిస్టులందరూ ప్రాణం విలువ తెలుసుకొని విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ తప్పక ధరించాలని ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ సూచించారు. మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ కొప్పుల వెంకట రమణ సహకారంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచో ఫెర్రర్ మాట్లాడుతూ.. ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరిస్తే అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల నుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని వారే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాలో రవికాంత్ రమణా సేవలు ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున చేస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు మచ్చ రామలింగారెడ్డి నిత్యం జర్నలిస్టుల కోసం ఎల్లప్పుడూ పని చేస్తుంటారని తన సహకారం ఎప్పుడూ ఉంటుం దని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేసి జర్నలిస్టు కుటుం బాల్లో వెలుగు నింపాలని మాంచో ఫెర్రర్ సూచించారు మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ కొప్పుల వెంకటరమణ మాట్లా డుతూ.. తన ట్రస్టు ఆధ్వర్యం లో జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలను దక్కించుకుని కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి రాజగోపాల్, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటేష్, షాకీర్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మొదటఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతం నుంచి రోడ్డు ప్రమాదాలకు సంబంధిన వార్తలు డెస్క్ కు వస్తుంటాయని అందులో ఎక్కువ మంది హెల్మెట్ ధరించని వారే మృతి చెందుతున్నారని గుర్తు చేశారు. విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చా రామలింగ రెడ్డి మాట్లా డుతూ.. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉచితంగా హెల్మెట్ల పం పిణీకి సహకారం అందించిన మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ వెంకటరమణకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ప్రతి ఒక్క జర్నలిస్టు హెల్మెట్ పంపి ణీ చేసేలా చర్యలు తీసుకుం టామని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించడంతో పాటు అవసరం అయిన వారికి శస్త్ర చికిత్సలు చేయించాలని కోరగా అందుకు వెంకటరమణ సమ్మతించారు. ఇల్లు లేని ప్రతి జర్నలిస్టు కూడా ఇల్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామని మచ్చా రామలింగా రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రింటు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, చిన్న పత్రికలు, సీనియర్ జర్నలిస్టులు, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# గుంతకల్లు లో ఉద్యమంలా జనసేన "ఉద్యమి" (క్రియాశీలక సభ్యత్వ) నమోదు మహోత్సవం...




**గుంతకల్లు మార్చి 4 ప్రజా జ్యోతి :** పండుగ వాతావరణం లో బాణాసంచా పేలుస్తూ, డీజే మోతలతో హోరెత్తించిన యువత జనసేనాని శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణ నడిబొడ్డున స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర పండుగ వాతావరణం లో జనసేన"ఉద్యమి" (క్రియాశీలక సభ్యత్వ నమోదు) కార్యక్రమం గుంతకల్ నియోజవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతపురం పార్లమెం ట్ ఉద్యమి కార్యక్రమం సమన్వయకర్త, జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు, చిత్తూ రు జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృ ద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ శ్రీ పసుపులేటి హరి ప్రసాద్ మరియు జిల్లా నాయకులు కాయగూరల లక్ష్మీపతి, కాసెట్టి సంజీవ రాయుడు, శ్రీ గ్రంధి దివాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కొణిదల పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ఆయన పోరాట స్ఫూర్తిని వివరించారు. ఉద్య మ స్ఫూర్తితో ముందుకెళుతూ లక్ష్యాన్ని చేదిస్తూ ఉద్యమి కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం అగ్రగామిగా నిలవాలని నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం (గుంతకల్లు, గుత్తి, పామిడి) లోని మూడు మండల, రెండు పట్టణ అధ్యక్షులు బండి శేఖర్,కురువ పురుషోత్తం, చిన్న వెంకటేశు లు, పాటిల్ సురేష్, ధనుంజ. య జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ పవర్ శేఖర్, గుంతకల్లు చిరంజీవి ఉపాధ్యక్షుడు పాండు కుమార్ మరియు వీర మహిళలు, మైనారిటీ నాయకులు, జన సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రీసర్వే పనులను చురుగ్గా చేపట్టాలి..!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.



**మార్చి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీ సర్వే పనులను జిల్లాలో ప్రణాళిక ప్రకారం చురుగ్గా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర రాజధాని నుండి రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, రాష్ట్ర భూ పరిపాలనా శాఖ (సీసీఎల్ఏ) ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మితో కలిసి భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా రెవెన్యూ క్లినిక్స్, పిజిఆర్ఎస్, మ్యుటేషన్స్ (ఉత్పరివర్తనలు), రీసర్వే, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరితో పాటు జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం జిల్లాలోని అన్ని మండలాల రెవెన్యూ అధికారులతో విసి ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ ముఖ్య కార్యదర్శి వారి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న రీసర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మ్యూటేషన్ లో భాగంగా సేల్, సబ్ డివిజన్, జాయింట్ ఎల్పిఎం తదితర వ్యక్తిగత వివరాలలో ఎటువంటి తప్పిదాలు లేకుండా పూర్తి చేసి పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రీసర్వే కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పన కోసమే ఈ రీసర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అలాగే భూ సమస్యలపై పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్స్ ద్వారా అందే అర్జీల పట్ల సదరు అర్జీ ప్రాథమిక పరిశీలన దశలో ఉన్నట్టు సమాచారం అర్జీదారులకు అందించడం బాధ్యతగా చేపట్టాలన్నారు. ఈ విసి కార్యక్రమంలో కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి ల్యాండ్ సర్వే శాఖ ఈడి శాంతరాజు, సంబందిత సెక్షన్ సూపరింటెండెంట్లు, రెవెన్యూ అధికారులు సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాచమల్లు ఆధ్వర్యంలో తుది మెరుగులు దిశగా రిసెప్షన్ వేడుక పనులు




**మార్చి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మార్చ్ 5వ తేదీన రాచమల్లు కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్ మెహన్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా, రిసెప్షన్ సభా వేదిక కు నిర్వాహకులు తుదిమెరుగులు దిద్దుతున్నారు. ఈ సందర్భంగా రాచమల్లు అలాగే పాతకోట బంగారు రెడ్డి సభాప్రాంగాణంలో మరియు భోజనాలు వడ్డించే కౌంటర్లను పరిశీలించి తగు సూచనలు చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి కడప జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి అలాగే పలువురు వై.యస్.ఆర్.సి.పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలి

ఐటీడీఏ పీఓ శుభం నోక్వాల్‌కు టీడీపీ నేత కణితి మధు వినతి




**ఎటపాక, మార్చి 04 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం లోని లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ శుభం నోక్వాల్‌కు బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కణితి మధు మాట్లాడుతూ, ఆసుపత్రికి రక్షణ గోడ లేకపోవడంతో పశువులు స్వేచ్ఛగా ప్రాంగణం లోకి ప్రవేశించి అపరిశుభ్రత సృష్టిస్తున్నాయని తెలిపారు. దీనివల్ల రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆసుపత్రి వాతావరణం దెబ్బతింటోందని పీఓ దృష్టికి తీసుకెళ్లారు. రోగుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ప్రహరీ గోడ నిర్మాణం అత్యవసరమని స్పష్టం చేశారు. వినతిపై సానుకూలంగా స్పందించిన ఐటీడీఏ పీఓ శుభం నోక్వాల్, సమస్యను పరిశీలించి ప్రహరీ గోడ నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పీఓ స్పందన పట్ల కణితి మధు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య, కురుసం ముత్తులు, పెనుబల్లి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడు జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రెస్ మీట్!

వైఎంఆర్ కాలనీలోని ఆయన కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం.



**మార్చి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు రైతు సోదరులు కొన్ని విషయాలు తెలుసుకోవాలి! వారికి అన్యాయం జరుగుతోంది.నాయకులు కూడా ఆలోచన చేయాలి. టిబి రోడ్డులోని మార్కెట్ యార్డు నందు శనగకు మద్దతు ధర 5300 ప్రకటించింది. ఇక్కడ మార్కెట్ యార్డు నందు పనిచేస్తున్న వారు 50 కిలోల శనగ మూటకు 2వందలు వసూలు చేస్తున్నారు.కానీ ఇందుకు 45 రూపాయలు మాత్రమే చెల్లించాలి. అన్ని రకాల చార్జీలు కలిపి. ఎవరు సుధాకర్? ఎవరు గౌస్? రైతులు కష్టపడి పంటను పెంచితే బ్రోకర్లు రైతు కష్టాన్ని పీల్చుతున్నారు. సంచిలో 50కేజీల మూటకు 500 నుండి 600 గ్రాములు అధికంగా వేసుకుంటారు. కానీ ఇక్కడ 2.5 కిలోల శనగలు ఎక్కువ వేసుకుంటున్నారు. 260 రూపాయలు రైతుకు నష్టం! మార్కెట్ యార్డు చైర్మన్ నిద్రపోతున్నారా లేక వాటాలు పంచుకుంటున్నారా? మేము అధికార పార్టీ నాయకులం అని అధికారులను బెదిరిస్తున్నారు. సెస్ ఎగవేతకు పాల్పడుతున్నారు. రసూల్ గౌస్ నేడు చెట్టు పేరు చెప్పి కాయలు అందుకొనే స్థితికి వచ్చారు. రైతులకు సమస్యలు ఎదురైతే నన్ను సంప్రదించండి. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డికి ఈ విషయాలు తెలియవు అని నా వ్యక్తిగత అభిప్రాయం.సుధాకర్ కు నేను స్వయంగా కాల్ చేశాను, డబ్బులు తీసుకోకుండా ఎలా పని చేస్తాం అన్నా అని సమాధానం ఇచ్చాడు. రైతులకు అన్యాయం జరిగితే నేను సహించను. రైతు కష్టం తెలిసిన వ్యక్తి నేడు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే గా ఉన్నారు. అలాటి ప్రొద్దుటూరులో రైతులకు అన్యాయం జరుగుతోంది. ఈ విషయం పై అధికారులకు మంత్రికి కంప్లైంట్ చేశాను. టిడిపి పార్టీకి చెడ్డ పేరు తెస్తే సహించను. ఇది ఆఖరి వార్నింగ్! రైతుల దగ్గర అన్యాయంగా తీసుకున్న డబ్బులు వాపస్ ఇవ్వాలి. ఎందుకు 200 ఇవ్వాలి అని అడిగిన రైతులను యార్డు లోకి రానివ్వడం లేదు.డబ్బులు వసూలు వీడియో, ఆడియో రికార్డులు నా దగ్గర ఉన్నాయని పత్రికాముఖంగా తెలియజేశారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన పల్ల అచ్యుతరావు




**అరకు , ప్రజాజ్యోతి న్యూస్:** వైఎస్సార్సీపీ పార్టీ అధినేత , ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆమదాలవలస నియోజకవర్గం దల్లవలస డిస్ట్రిక్ సోషల్ మీడియా వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పల్ల అచ్చుతారావు మర్యాదపూర్వకంగా కలిశారు. అరకు లో ఓ ఎమ్మెల్యే ఇంట్లో జరుగుతున్న శుభకార్యానికి హాజరవుతున్న జగన్మోహన్ రెడ్డిని హెలిప్యాడ్ వద్ద అచ్యుతరావు కలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ,చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను సోషల్ మీడియా మాధ్యమం ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ మేరకు జగన్ సూచించారు.

# కనిగిరి డిపోలో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం




**కనిగిరి మార్చి 4 (ప్రజాజ్యోతి :** ప్రమాద రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో ప్రతి డ్రైవర్ కీలక పాత్ర పోషించాలని కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం పిలుపునిచ్చారు.జాతీయ భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్ టి సి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బుధవారం ఎ పి ఎస్ ఆర్ టి సి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదలను నివారించుటకు కనిగిరి డిపోలో డ్రైవర్లకు రోడ్డు భద్రత,ప్రమాద రహిత డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు రోడ్డు ప్రమాదాలు తగ్గించాలంటే ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అధిక వేగం, మొబైల్ ఫోన్ వినియోగం, అలసటతో డ్రైవింగ్ చేయడం వంటి కారణాలు ప్రమాదాలకు దారితీస్తాయని తెలిపారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వాహనం నడపాలని, ప్రయాణికుల భద్రతనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం సూచించారు.డ్రైవర్లను ప్రత్యేకమైన బస్సులో తీసుకోని ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి డ్రైవర్లకు రక్షణాత్మక డ్రైవింగ్ విధానాలు, సురక్షిత దూరం పాటించడం,వాహనాల పర్యవేక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.చివరగా భద్రతా ప్రమాణాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని డ్రైవర్లు ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మెకానికల్ బి టి ప్రసాద్, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ ,ట్రాఫిక్ సూపర్‌వైజర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# చింతూరులో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్





**చింతూరు: మార్చి 4 ప్రజా జ్యోతి :** చింతూరు పోలీసులు బుధవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారులైన డిజిపి హరీష్ గుప్తా ( ఐపీఎస్), పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ( ఐపీఎస్), ఎస్పి బొడ్డు హేమంత్ ( ఐపీఎస్), సిఐ గోపాలకృష్ణ నేతృత్వంలో చింతూరు ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో చింతూరులోని బీసీ కాలనీ లో వజ్ర పహార్ కార్యక్రమంలో భాగంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ప్రతి ఇంటికి వెళ్లి ఆధార్ కార్డులు సేకరించారు. ఇంట్లో ఉండే జనాభా ఎంత ? ప్రతి ఇంట్లో అద్దెకు ఎవరు ఉంటున్నారు ? మొదలగు వివరాలు సిబ్బందితో సేకరించారు. చత్తీస్గఢ్, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దు పోలీస్ స్టేషన్ అవడంతో, గంజాయి అక్రమ రవాణా, కొత్త వ్యక్తుల గురించి ఆరా తీశారు. అలాగే సి బుక్కు లేని ద్విచక్ర, ఆటో, తదితర వాహనాలు గురించి వివరాలు సేకరించారు. డ్రోన్ కెమెరాతో ఏరియల్ సర్వే నిర్వహించారు. కొత్త అపరిచిత వ్యక్తుల వివరాలు, వేలి ముద్రలు కూడా సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్ తో పాటు ఏ ఎస్ఐదొర,మల్లికార్జున్,పోలీసు సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్

## – 2026 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ..




**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 05) :** అనంతపురం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం రాఘవేంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (=ఖ్రాజు= – అటానమస్) ఎన్.ఎస్.ఎస్ (చీూ) విభాగం, మై భారత్ (వీ దీష్ఠుఖీఫ్) మరియు జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్–2026' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. యువతలో నాయకత్వ లక్షణాలను, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ జిల్లా స్థాయి పోటీలను రైపర్ కళాశాల వేదికగా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటికే 'మై భారత్' (వీ దీష్ఠుఖీఫ్) పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్న విద్యార్థులు (=వస్త్రఅర్‌వతీవ౨ ౯ాబ౨వత౦) అందరూ మార్చి 5వ తేదీన ఉదయం నిర్ణీత సమయానికి =ఖ్రాజు= కళాశాలలోని పోటీ వేదికకు చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం డిడిఓ శ్రీనివాస్, రైపర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వై.పద్మనాభ రెడ్డి, రైపర్ వైస్ ప్రిన్సిపాల్ డా. జె.రవీంద్ర రెడ్డి, జేఎన్టీయూఏ ఎన్.ఎస్.ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ జి.మమత, మై భారత్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ బిసతి భరత్, మై భారత్ అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ సూపర్‌వైజర్ జి.శ్రీనివాసులు, రైపర్ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.నాగశుభ మరియు తదితరులు పాల్గొన్నారు.

# చక్కెర లారీ బోల్తా

**నందవరంమార్చ్ 04(ప్రజా జ్యోతి ):**



మండల పరిధిలో ని ముగతి సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాయచూరులోని సైదాపూర్ చక్కర ఫ్యాక్టరీ నుంచి కడప(ఐ) ప్రొద్దుటూరుకు చక్కెర లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ శివకుమార్ అతివేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. డ్రైవర్తో పా టు క్లీనర్కు ఎలాంటి గాయాలు కాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

# అంగరంగవైభవంగా శ్రీరామచంద్రుడు పెళ్ళికొడుకు అయిన వేళ!..

## అందాల రామునికి అపురూప జానకికి!..

## పెళ్లి కుమారుడిగా శ్రీ రామ చంద్రుడు!..

## పెళ్లికూతురిగాజానకీదేవి!..









**వి.ఆర్.పురం,మార్చి4(ప్రజాజ్యోతి):** శ్రీరామచంద్రుడే పెండ్లికొ డుకు, శిరులోలికే సీతమ్మేపెళ్ళికూతురు, అందాల రాముని,¬ ఎళ్లికుమారునిగా,అపురూపజానకిని పెళ్లికూతురుగా చేసినశుభదినం బుధవారం,మండలంలోని రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శబరి, గోదావరి సంఘమతీరంలో శ్రీరామగిరి గ్రామంవద్దగల ఎత్తైన కొండపైన వెలసియున్న శ్రీసుందర సీతారామచంద్రస్వామి వారి ఆలయంవద్ద, ఆలయ ఛైర్మెన్ పెందుర్తి సుదర్శనరావు,కమిటీ సభ్యుల ఆద్వర్యంలో భక్తుల హర్షద్వానాలమధ్య ఘనంగా నిర్వహించారు.ఫాల్గుణ శుద్ధ పౌర్ణమిరోజున,శాస్త్రోత్తంగా ప్రతీ ఏటా ఈవేడుకను నిర్వహిస్తారు, మంగళవారం,చంద్రగ్రహణం రావటంతో, మరుసటి రోజుబుధవారం,ఆలయప్రధాన అర్చకులు సౌమ్యత్రి పురుషోత్తమాచార్యులు,వేద మంత్రాలతో శ్రీరామచంద్రస్వామిని పెళ్ళికొడుకుగా,సీతమ్మతల్లిని పెళ్లికూతురును చేశారు.అనంతరం అందాల రామునికి,అపురూప జానకి,లకు వసంతోత్సవాన్ని, డోలోత్సవాన్ని, ఉయ్యాలసేవ తదితర కార్యక్రమాలనుభక్తుల హర్షద్వానాల మధ్య కనువిందుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీసీతారాముల పెళ్ళికొడుకు,పెళ్ళికూతురు మహోత్సవం సందర్భంగా మండలంలోని భక్తజనులు అందరూవేకుజామున"శబరి" "గోదావరి"సంఘమతీరంలో పవిత్ర స్నానాలు ఆచరించి శ్రీరామగిరి గ్రామంలోని రాములవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించుకుని,అనంతరం ఈ మహత్తరకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమం సందర్భంగా ప్రధాన అర్చకులు దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అనంతరం మంగళ వాయిద్యాలు నడుమ భక్తుల రామ నామస్మరణల మధ్య అంగరంగ వైభవంగా రామయ్యను పెళ్ళికొడుకుగాను,సీతమ్మను పెళ్లికూతురుగాను,చేసి ఈకార్యక్రమాన్ని కన్నులపండువగ నిర్వహించారు.రక్తికట్టించారు. ఆలయంవద్దకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను పంచారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సౌమితి పురుషోత్తమా చార్యులు,శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్, పెందుర్తి సుదర్శన్ రావు, మాట్లాడుతూ శ్రీరామచంద్ర స్వామిని పెళ్ళికొడుకుగాను, సీతమ్మ తల్లి కూతురుగాను, చేయటంపూర్వకాలంనుండి వస్తున్నఆచారమని,ఈరోజునపెళ్లి స్వామివారినికొడుకుగాను, సీతమ్మ తల్లిని,పెళ్లికూతుర్ని చేసి పెళ్లిపనులను ప్రారంభిస్తారని, "పందిరి రాటలు" వేయటం,ఆలయానికి వెల్లలువేయటంతదితర కార్యక్రమాలనుఈరోజునే చేస్తామనిఆయన తెలిపారు.శ్రీ రామచంద్రుడిని,జానకీదేవిని పెళ్లి కొడుకు పెళ్లి కూతురిని చేసే అద్భుతమైన భాగ్యం జె.కె. అగ్రి సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ బొప్పెన వేణు గోపాల్,జయలక్ష్మి, దంపతులకు దక్కిందని ఆయన వివరించారు.వారు ఏనాడుచేసుకున్నపుణ్యఫలమో,నని చైర్మన్ సుదర్శన్ రావు,తెలిపారు.ఈ అద్భుతమైన కార్యక్రమంలో, ఎర్రంనేని బ్రహ్మాజీ,అరుణ దంపతులు,ఏ. ఎస్.డి.ఎస్,సంస్థ చైర్మన్ ఉండవల్లి గాందీబాబు,దంపతులు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,మాజీ జడ్పీ. టి.సి,ముత్యాల రామారావు, దంపతులు, సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, దంపతులు,మాజీ సొసైటీ ప్రెసిడెంట్ ముత్యాల చంద్రశేఖర్,దంపతులు,శ్రీరామగిరి దేవస్థానం మాజీ చైర్మన్ ఆచంట శ్రీనివాసరావు,దంపతులు శ్రీరామగిరి ఉప సర్పంచ్ గుండెపూడి లక్ష్మణ్ రావు,దంపతులు,కమ్మచిచ్చు సత్యనారాయణ,దంపతులు,బాగుల అంజన్ రావు,దంపతులు సీనియర్ నాయకులు శ్రీరాముని భక్తులు సవలం రాజేంద్రప్రసాద్, బురకా కన్నారావు,జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,ముత్యాల సత్యనారాయణ,కోట్ల శ్రీనివాసరావు, ముత్యాల రాంబాబు,దుర్గారావు,ఎటపాక, కూనవరం,మండలాల భక్తులు భారీగా తరలివచ్చారు. ఈఅద్భుతమైన కార్యక్రామాన్ని వీక్షించారు.శ్రీరామగిరి గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ ర్యాలీ లో పాల్గొన్న నంద్యాల జిల్లా నాయకులు







**ప్యాపిలి ప్రజాజ్యోతి : మార్చి 4 :** విజయవాడలో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ ర్యాలీ సమావేశంలో నంద్యాల జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పాల్గొన్నారు బుధవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ర్యాలీ నిర్వహించారు అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు విలేకరుల సమస్యలను మంత్రి కొలుసు పారసారథి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి పార్థసారథి జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నంద్యాల జిల్లా కన్వీనర్ జి మద్దయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు ముల్లా నిజాముద్దీన్, డి. మౌలాలి, నంద్యాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్, ట్రెజరర్ మస్తాన్, ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి, పి. పి. నాయుడు, టీవీ9 జవహర్, నియోజకవర్గ కార్యదర్శి షాషా వలి, నియోజకవర్గ ట్రెజరర్ అవుకు శ్రీనివాసులు, మండల గౌరవ అధ్యక్షులు రఘురామిరెడ్డి, అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు మధు, కార్యదర్శి రాజేష్, సంజామల మండల అధ్యక్షులు ఖాసిం సాహెబ్, నాయకులు సుబ్బరాయుడు, నరసింహ, టీవీ5 సుబ్బయ్య, ఆర్ టి వి ఓబులేసు, శ్రీకాంత్, మనోహర్, కొలిమిగుండ్ల సురేష్ లింగాధర్, కుమారస్వామి, రమణ గౌడ్, వెంకటరాముడు, దస్తగిరి, రాంబాబు, సంజామల నాగేంద్ర, సుధాకర్, బేతంచెర్ల మధు, సుబ్బరాయుడు, డోన్ నియోజకవర్గం కలచట్ల కృష్ణమూర్తి, సిరివెళ్ల మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరామచంద్రుడు పెళ్ళికొడుకు అయినవేళ!..







## జె.కె. అగ్రి సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారిచే!..

## శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!..

**వి.ఆర్.పురం,మార్చి4(ప్రజాజ్యోతి) :** శ్రీరామచంద్రుడే పెండ్లికొడుకు, శిరులోలికే సీతమ్మే పెళ్ళికూతురు, అందాలరాముని పెళ్లికుమారునిగా,అపురూప జానకిని పెళ్లికూతురుగా చేసిన శుభదినం అద్భుతమైన రోజుని శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ సుదర్శన్ రావు,వివరించారు. బుధవారం మండలంలోని రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శబరి, గోదావరి,సంఘమతీరంలో శ్రీరామగిరి గ్రామంవద్దగల కొండపైన వెలసియున్న శ్రీసుందర సీతారామచంద్రస్వామి వారి ఆలయంవద్ద,కమిటీ సభ్యుల ఆద్వర్యంలో భక్తుల హర్షద్వానాల మధ్య ఘనంగానిర్వహించారు. ఫాల్గుణశుద్ధ పౌర్ణమి రోజున, శాస్త్రోత్తంగా!ప్రతిఏటా ఈవేడుకను నిర్వహిస్తామని తెలిపారు.మంగళవారం చంద్రగ్రహణం రావటంతో, మరుసటి రోజుబుధవారం ఆలయ ప్రధాన అర్చకులు సౌమ్యత్రి పురుషోత్తమాచార్యులు వేదమంత్రాలతో శ్రీరామచంద్రస్వామిని పెళ్ళికొడుకు గా,సీతమ్మ తల్లిని పెళ్లికూతురును చేశారు.అనంతరం అందాల రామునికి,అపురూప జానకిలకు వసంతోత్సవాన్ని,డోలోత్సవాన్ని, ఉయ్యాల సేవతదితర కార్యక్రమాలను భక్తుల హర్షద్వానాల మధ్యఅంగరంగ వైభవంగా నిర్వహించామని చెప్పారు.సీతారాముల పెళ్ళికొడుకు,పెళ్ళికూతురు మహోత్సవం సందర్భంగామండలంలోని భక్తజనులు అందరూవేకుజామున శబరి గోదావరి సంఘమతీరంలో పవిత్ర స్నానాలు ఆచరించి శ్రీరామగిరిగ్రామంలోని రాములవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, అనంతరం ఈమహత్తర కార్యక్రమం లోపాల్గొన్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధాన అర్చకులు దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించి అనంతరం మంగళ వాయిద్యాలు నడుమభక్తుల రామనామ స్మరణలమధ్య అంగరంగ వైభవంగా రామయ్యను పెళ్ళికొడుకుగాను,సీతమ్మను పెళ్లికూతురుగారు చేసి ఈకార్యక్రమాన్ని కన్నులపండువగ నిర్వహించారు.ఆలయం వద్దకు వచ్చినభక్తులకు తీర్థప్రసాదాలను పంచారు.ఈసందర్భంగా ఆలయ ప్రధానఅర్చకులు సౌమితి పురుషోత్తమాచార్యులు, మాట్లాడుతూ శ్రీరామచంద్ర స్వామిని పెళ్ళికొడుకు గాను, సీతమ్మ తల్లి కూతురు గాను చేయటం పూర్వకాలం నుండి వస్తున్న ఆచారం అని,ఈరోజున పెళ్లి స్వామివారిని కొడుకుగాను, సీతమ్మతల్లిని,పెళ్లికూతుర్ని చేసి పెళ్లి పనులను ప్రారంభిస్తారని,అన్నారు. పసుపు దంచుడు, పందిరి రాటలు వేయటం,ఆలయానికి వెల్లలు వేయటం తదితర కార్యక్రమాలను ఈరోజునే చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు దంపతులు,కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,ముత్యాల రామారావు, దంపతులు, బొర్రా నరసింహారావు దంపతులు, ముత్యాల సిద్దార్థ దంపతులు,ముత్యాల చంద్రశేఖర్ దంపతులు,ఆచంట శ్రీనివాసరావు,దంపతులు కమ్మచిచ్చు సత్యనారాయణ, దంపతులు,గుండెపూడి లక్ష్మణ్ రావు,దంపతులు, బాగుల అంజన్ రావు,దంపతులు,జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,ముత్యాల రాంబాబు దంపతులు, జైశ్రీరామ్ భక్తులు సవలం రాజేంద్రప్రసాద్,బురకా కన్నారావు, సత్యనారాయణ,కుటుంబ సభ్యులు,ఆత్మకూరి కాంతారావు, గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు.

# రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

## – ఏ ఓ ఆనంద్ లోక్ దళ్



**హోళగుంద, మార్చ్ 4,ప్రజా జ్యోతి న్యూస్ :** రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఆనంద్ లోక్ దళ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య యునిక్ ఫార్మర్ ఐడి జారీ చేసేందుకు, ప్రత్యేకంగా ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతుల వివరాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇంతవరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోని రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు సహకరించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని, కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ,కనీస మద్దతు ధరలు, వ్యవసాయ సబ్సిడీలు మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధికి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, ఈ నెల 28 లోపు తప్పని సరిగా ప్రతీ రైతు సంబంధిత రైతు సేవా కేంద్రంలో సిబ్బంది వద్ద పొలం ఖాతా పుస్తకం,ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు అనుసంధానించబడిన ఫోన్ నెంబరు లతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియని పూర్తి చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలని,లేని యెడల పీఎం కిసాన్ తదుపరి విడత లబ్ధి పొందలేకపోవడంతో పాటు,రైతులు ఇతర సంక్షేమ పథకాలను కూడా కోల్పోవడం జరుగుతుందని సూచించారు.రైతులు ఆయా గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం అధికారులను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆనంద్ లోక్ దళ్ కోరారు.

## శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

**గుంతకల్లు మార్చి 4 ప్రజా జ్యోతి :** ఆలోచనలు ఉన్నత స్థాయిలో ఉంటే విద్యార్థులు నూతన ఆవిష్కరణలు కనుగొనవచ్చు నని నీటిపారుదల శాఖ ఏఈఈ పవన్ కుమార్ అన్నారు. పట్టణంలోని ఉరుకొండ రోడ్డులో గల శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం పాఠశాల పౌడర్ డాక్టర్ మంజునాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన నీటి పారుదల శాఖ ఏఈఈ పవన్ కుమార్, గణిత ఉపాధ్యాయుడు అస్లాం భాష, వాణి విద్యానికేతన్ కరస్పాండెంట్ మల్లికార్జున రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ ప్రదర్శనలో పాఠశాల పిల్లలు తయారుచేసిన సైన్స్ ప్రేయర్ లో మైక్రోస్కోప్, టెస్లా కాయిల్, ఆటోమెటిక్ స్ట్రీట్ లైట్స్, మెగ్లేవ్ వంటి విశిష్ట అద్భుతాలు విద్యార్థులను ఉపాధ్యాయులను, మేధావులను ఆకట్టుకున్నా యి. సైన్స్ కు






మారుపేరుగా మరొక్కసారి శ్రీ వివేకానంద పాఠశాల నిరూపించుకోవడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ ఓంకారప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్. గురు రాజ్, ప్రధాన ఉపాధ్యాయు రాలు నాగమణి, పాఠశాల సీఈవో శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్చార్జి సరోజమ్మ, ఉపాధ్యా యులు సుమిత్, అశ్విని, సంధ్య, లత, ప్రకాష్, మీనా, కవిత, దానిష్, మున్ని, సల్మా, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోయత్తోర్ బాట రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయండి.




**చింతూరు, మార్చి 4 ప్రజా జ్యోతి :** పోలవరం జిల్లా చింతూరు మండలం లోని రామన్నపాలెం గ్రామంలో గత 25 ఏళ్లుగా చదువు మధ్యలో మానివేసిన విద్యార్థులకు బ్రిడ్జి కోర్స్ లు నిర్వహించి తెలంగాణ జిల్లాల్లో యువతకు విద్యా అవకాశాలు కల్పించిన కోయత్తోర్ బాట ఏర్పడి 25 సంవత్సరాలు అయింది. ఈ సందర్భంగా రజితోత్సవ వేడుకలను మార్చి 7వ తేదీన జరుపుకుంటుందని, ఈ కార్యక్రమంలో భాగంగా, విజ్జ, అలిం – బలిం కోటై, గాలి గాలి కుక్క అనే గిరిజన పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు కోయత్తోర్ బాట నిర్వాహకులు యాదయ్య, దుమ్మిరి భీమమ్మ, జల్లి మల్లయ్య తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి చింతూరు ఐటీడీఏ పీవో శుభంనొక్వాల్, తెలంగాణ రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర కన్వీనర్ సీడం అర్జు, వార్త దినపత్రిక పూర్వ సంపాదకులు టంకశాల అశోక్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శివప్రసాద్, సమత స్వచ్ఛంద సంస్థ రెబ్బ ప్రగడ రవి, కోయ రచయిత్రి పద్దం అనసూయ, ప్రత్యేక ఆహ్వానితులు ఆదిలాబాద్ జిల్లా కురిసింగ మోతీ రామ్, కోరంగ దౌలత్ రావు, శ్యామ్ రావు ఉయికే, ఏంవి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ వెంకటరెడ్డి, తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ పోట్ట బత్తిని మహేష్, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ప్రొఫెసర్ మల్లి భాస్కరరావు, ఐటిడిఎస్ పోలవరం అనిల్ కుమార్, దింసా పత్రిక ఎడిటర్ సైమన్ గుణవర్తి, హోమియో వైద్యులు అంబటి సురేంద్ర రాజు హాజరవుతున్నారని, కోయత్తోర్ బాట రజతోత్సవ వేడుకలు, పుస్తకాల ఆవిష్కరణకు, కోయ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన మిత్రులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# ఊరి బడిని కాపాడుకుందాం

**– యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పిలుపు.**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (ప్రజా జ్యోతి) :** పేదలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందాలంటే ఊరి బడిని కాపాడుకోవాల్సిందేనని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పోరుమామిళ్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన “ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం–ఊరి బడిని కాపాడుకుందాం” అనే నినాదంతో యుటిఎఫ్ పోరుమామిళ్ల మండల అధ్యక్షులు బి.ఈశ్వరరావు అధ్యక్షతన ప్రాంతీయ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోన్ముఖాభివృద్ధికి పాటుపడుతూ, అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు నేడు పాలకుల విధానాల ఫలితంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నా యన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా హామీలిస్తున్న పాలకవర్గాలు గద్దెనెక్కాక హామీలను విస్మరిస్తూ ప్రభుత్వ విద్యను ప్రమాదం లోకి నెడుతున్నా రన్నారు. సేవా రంగమైన ప్రభుత్వ బడుల నిర్వహణ బాధ్య తల నుండి పాలకులు క్రమేపి తప్పుకుంటున్నారని ఆరోపిం చారు. గతంలో వైసిపి ప్రభుత్వం జీవో 117 ను ప్రవేశపెట్టి, పాఠశాలల విలీనం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా మార్చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వ విధానాన్ని అప్పటి ప్రతిపక్ష హోదాలో తప్పు పట్టిన కూటమి పెద్దలు, తాము అధికారంలోకి రాగానే 117 జీవోను రద్దుచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని ప్రగల్బాలు పలికారని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం జీవో 117 ను పాక్షికంగా రద్దుచేసి, దాని స్థానంలో జీవో 20 ని అమలు చేశారే తప్ప విధానాల్లో మాత్రం ఏ మార్పు లేదన్నారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ లాంటి సంస్థలతో చేసుకున్న ఒప్పందాల మేరకే ప్రభుత్వ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా పాలకులు నిర్వీర్య పరుస్తున్నారని ఆయన ఆరోపించారు. సాల్ట్ పథకం అమలులో భాగంగా ప్రపంచ బ్యాంకు నుండి 1750 కోట్లు అప్పు తీసుకున్న ప్రభుత్వం, వారితో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రభుత్వ విద్యకు పాడె కట్టేందుకు ప్రయత్నిస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. బోధనేతర కార్యక్రమాల పేరుతో పేద విద్యార్థులకు విద్య అందకుండా ప్రభుత్వం చేసే కుట్ర అందులో భాగమేనన్నారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యను నిర్వీర్య పరుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. పాలకుల విధానాల ఫలితంగా రాష్ట్రంలో 17వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పేదల పట్ల మక్కువ లేని పాలకవర్గాలు కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ విద్యకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారన్నారు. ప్రభుత్వ బడులు మూతపడితే పేద, బడుగు, బలహీనవర్గాలు విద్యకు దూరమవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడులను కాపాడుకుంటూ పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు యుటిఎఫ్ కృషి చేస్తున్నదని అందులో భాగంగానే “ఊరిని కాపాడుకుందాం” అనే నినాదంతో యుటిఎఫ్ కార్యాచరణ ప్రారంభించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ బడిని కాపాడుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లావ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నామని, ఫిబ్రవరి మాసం నుండే విద్యార్థుల ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించమని, విద్యార్థుల తల్లిదండ్రుల చైతన్య పరచడంతో పాటు, మేధావుల, విద్యావేత్తల, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఊరి బడిని కాపాడుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, యుటిఎఫ్ శ్రేణులు ఊరి బడి కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. పోరుమామిళ్ల మండల విద్యాశాఖాధికారి ఎ.వెంకటయ్య, రిటైర్డ్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డి.మార్కా రెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు యుటిఎఫ్ చేస్తున్న కృషి శ్లాఘనీయమన్నారు. కార్పొరేట్ మాయాజాలంలో పడి తల్లిదండ్రులు కార్పొరేట్ విద్యా సంస్థల వైపు మొగ్గుచూపుతూ ప్రభుత్వ బడుల పట్ల నిర్లక్ష్యం కనపరుస్తున్నారన్నారు. ప్రభుత్వ బడుల్లో అర్హత కలిగిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తారని, దీంతోపాటు విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, సమరూప దుస్తులు, నాణ్యమైన భోజనం ఉచితంగా అందజేస్తారన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల పట్ల మోజుతో ప్రభుత్వ బడులను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఊరిబడి కనుమరుగవుతుందని, తద్వారా పేదలు చదువుకునేందుకు అవకాశం లేకుండా పోతుందని వారు పేర్కొన్నారు. యుటిఎఫ్ చేపట్టిన ఈ యజ్ఞంలో ఉపాధ్యాయ లోకం పెద్ద ఎత్తున భాగస్వాములై ఊరి బడిని కాపాడుకునేందుకు కంకణం కట్టుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కుర్రా చెన్నయ్య, కె.ప్రసాద్, ఎ.డి.దేవదత్తం, సీనియర్ నాయకులు కె.జోజయ్య, పోరుమామిళ్ల మండల ప్రధాన కార్యదర్శి ఎస్.మహబూబ్ బాషా, కలసపాడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.బాల ఓబయ్య , సి.ప్రభాకర్, కాశినాయన మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.భాస్కర్ రెడ్డి, ఎస్.గురప్ప, బి.కోడూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.పిచ్చిరెడ్డి, ఎన్.కొండయ్య, నాయకులు ఐ.విజయ భాస్కర్, ఎస్.ఖాజా నాయబ్ రసూల్, కె.చెన్న కృష్ణయ్య, డి.సెబాస్టియన్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఎస్.దాదా పీర్, కె.గంగయ్య, బి.రవి ప్రసాద్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వెంటనే అమలు చేయాలి..

**సిపిఐ మండల కార్యదర్శి శివయ్య**




**బనగానపల్లె ప్రజా జ్యోతి మార్చి = 4 :** జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బనగానపల్లె నియోజకవర్గంలో లో ఉన్నటువంటి అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని అలాగే పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులను విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి శివయ్య డిమాండ్ చేశారు ఇవాళ పల్లెల్లో పనులు లేక పస్తులతో చావలేక జానెడు పొట్ట నింపుకోవడానికి చుట్టుపక్కలకిలో మీటర్ల దూరంలో ఉన్న ఊరు గాని ఊరు దాటి ఎంతో దూరం ప్రయాణం చేస్తూ జీవనం కోసం పోతున్నారు ఇవాళ ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి నిన్నటి రోజున దద్దనాల చెరువు దగ్గర ఆటో ప్రమాదవశాత్తు బోల్తాపడడం జరిగింది ఇలాంటి ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నాయి కారణం గ్రామాల్లో ఉపాధి లేక వెళ్తున్నారు ఫిట్నెస్ లేని ఆటోలు పత్రాలు లేని ఆటోలు 18 సంవత్సరాలు నిండకుండానే డ్రైవింగ్ చేస్తున్న యువకులు కావున వారికి అవగాహన కల్పించి ఉపాధిహామీ పథకాన్ని వెంటనే అమలు చేసి పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా విప్పిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రి స్వామి మండల అధ్యక్షులు మతేష్ పాల్గొన్నారులి

## డెలివరీ బాయ్ దిలీప్ హత్య మానవ హక్కుల ఉల్లంఘనే

**– నిందితులకు కఠిన శిక్ష విధించాలి**

**– హ్యూమన్ రైట్స్ సభ్యులు**

**పోరుమామిళ్ల / కాశినాయన, అర్**




**అర్బన్ మార్చి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** కాశినాయన మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన కందుల దిలీప్ ఫ్లిప్కార్ట్ డెలివరీ బాయ్ గా పని చేస్తూ తన కుటుంబాన్ని పోషిం చు కుంటూ జీవనం సాగిస్తు న్నాడు.దాదాపు రెండు వారాల క్రితం గుర్తు తెలియని దుండగులు దిలీప్పై పెట్రోల్ పోసి నిప్పంటించిన దారుణ ఘటన స్థానికంగా కల కలం రేపింది. తీవ్రంగా గాయపడిన దిలీప్ను తొలుత పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రికి, అనంతరం కడప (రిమ్స్) ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు.మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురాగానే గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.మార్చి రెండవ తేదీన “దిలీప్కు న్యాయం జరగలేదు” అంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ ఎదుట శవాన్ని ఉంచి ఆందోళనకు ఇక నిమిషం కూడా తెలిసిందే.ఈ ఘటనపై పోరుమామిళ్ల ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణిరావు, ప్రెస్ సెక్రటరీ ప్రవీణ్ స్పందిస్తూ ---“ఒక పేద కుటుంబానికి ఆధారమైన యువకుడిని సజీవదహనం చేయడం మానవ హక్కులపై జరిగిన దాడి అన్నారు.ఇది కేవలం హత్య కేసు మాత్రమే కాదు... సమాజానికి హెచ్చరికగా మారిన ఘటన.నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపించి కఠిన శిక్ష విధించాలి.చట్టం ముందు ధనికుడు -- పేదవాడు అనే తేడా ఉండకూడదు.బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం, ఉద్యోగ భరోసా కల్పించాలి.”అని స్పష్టం చేశారు. దిలీప్ మరణించే ముందు ఇచ్చిన వాగమూలాన్ని బట్టి తన ఫోన్ డేటాలో ఎవరెవరి నంబర్లు ఉన్నాయో డీటెయిల్స్ తీసుకొని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిజమైన నిందితులను బయటకు తీసుకురావాలని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని హ్యూమన్ రైట్స్ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.

## రైలులో మహిళా మెడలో చైను లాకెళ్లిన చైన్ స్నాకర్

**గుంతకల్లు మార్చి 4 ప్రజా జ్యోతి :** కాచిగూడ నుండి బెంగళూరు వెళ్తున్న రైలు నందు బుధవారం తెల్లవారుజామున మహిళా మెడలో చైను లాక్కెళ్ళిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానిక రైల్వే సిఐ అజయ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు కాచిగూడ నుండి బెంగళూరుకు వెళ్లే ట్రైన్ లో జీవన్ కుమార్ అతని భార్య సౌందర్య మంచిర్యాల నుండి బెంగళూరుకి ప్రయాణిస్తున్నా రన్నారు. తెల్లవారుజామున ఉదయం నాలుగున్నర సమయంలో సౌందర్య ముఖం కడుక్కోవడానికి వాషింగ్ బేసిన్ వద్దకు వెళ్లి మొహం కడుక్కొని తమకు కేటాయించిన సీట్లలో కూర్చున్నారు. కానీ ట్రైన్ రద్దీగా ఉండడంతో పాటు మరికొందరు ప్యాసింజర్లు అనధికారకంగా రిజర్వేషన్ భోగిలలో ప్రయాణిస్తున్నా రని అన్నారు. స్థానిక మల్లప్ప గేట్ దాటుతున్న సమయంలో సిగ్నల్ కోసం 15 సెకండ్లు ట్రైన్ ఆగిందని ఆ సమయంలో ట్రైన్ కదలే ముందు సౌందర్య మెడలో లాంగ్ చైన్ లా కొని దుండగుడు ట్రైన్లో నుంచి దూకి పారిపోయినట్టు ఆయన తెలిపారు. ఫిర్యాదు ధరల వివరాల మేరకు దుండగుల ఆచూకీ, ఆధారాలు స్పష్టంగా ఉన్నాయని త్వరలోనే నేరస్థలను అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు.

## మానవత్వానికి నిదర్శనంగా సత్యసాయి సేవా సమితి

**– గ్యాస్ లీకేజీ కారణంగా పట్టాలపై నిలిచిపోయిన రైలు**

**– చాలా సమయం రైలు నిలిచిపోవడంతో ఆకలితో అలమటించిన ప్రయాణికులు**

**– 1000 మంది ప్రయాణికులకు అరటిపళ్ళు ,బిస్కట్లు ,వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేసిన సత్యసాయి సేవా సమితి**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**ఆధ్యాత్మిక సేవలోనే కాకుండా సామాజిక సేవలో కూడా పొందూరు సత్యసాయి సేవా సమితి సభ్యులు ఎల్లవేళలా ముందజలో ఉంటారు. మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో గ్యాస్ లీకేజీ కారణంగా తిలారు వద్ద గుడ్ రైలు చాలా సమయం పట్టాలపైనే నిలిచిపోయింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న సత్య సాయి సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ, సేవా సమితి సభ్యులు కలిసి ప్రయాణికులు ఆకలితో ఉండకూడదని సుమారు 1000 మందికి అరటిపళ్ళు , బిస్కెట్ ప్యాకెట్లు , వాటర్ ప్యాకెట్లను రాత్రి 11 గంటల వరకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి యూత్ పిల్లలు కూడా పాల్గొని తమ సేవలను అందజేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే విరుపాక్షి జన్మదిన వేడుకలు



**హోళగుంద, మార్చ్ 4, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యస్ కె గిరి కేక్ కట్ చేసి అనాథలకు బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యస్ కె గిరి మాట్లాడుతూ ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి నియోజకవర్గ ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తోడుగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే విరుపాక్షి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను,కృష్ణా, రాజ,వీరేష్, శేఖర్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సురక్ష బీమా చెక్కు అందజేత




**కాత్రేనికోన, ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాత్రేనికోన ప్రధానమంత్రి సురక్ష బీమా బీమా యోజన (పి ఎం ఎస్ బి వై) పథకం ద్వారా వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలు చెల్లించడం ద్వారా పడవ ములిగి మరణం పొందిన ఖాతాదారునికి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుందని కాత్రేనికోన స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ జి బి వి రమణ తెలిపారు. కాత్రేనికోన మండలం పల్లం గ్రామానికి చెందిన కొప్పడి మహేష్ ఇటీవల మరణించగా ఆయన భార్య కొప్పడి మంగ కి రెండు లక్షల రూపాయల బీమా చెక్కును బుధవారం మేనేజర్ అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ జీవిత బీమా, ప్రమాద బీమా పాలసీ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్ మహేష్ బాబు,జి విజయ్ కుమార్, ప్రశాంత్ ఇంకా స్టేట్ బ్యాంక్ సిబ్బంది, కియోస్క్ బ్యాంక్ ఆపరేటర్లు పెయ్యల సురేష్ బాబు, పాలెపు సత్యానందం , మల్లాది రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన పల్ల అచ్యుతరావు





**అరకు , ప్రజాజ్యోతి న్యూస్:** వైఎస్సార్సీపీ పార్టీ అధినేత , ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆమదాలవలస నియోజకవర్గం దల్లవలస డిస్ట్రిక్ సోషల్ మీడియా వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పల్ల అచ్చుతారావు మర్యాదపూర్వకంగా కలిశారు. అరకు పర్యటనలో భాగంగా విచ్చేసిన జగన్మోహన్ రెడ్డిని హెలిప్యాడ్ వద్ద అచ్యతరావు కలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ,చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను సోషల్ మీడియా మాధ్యమం ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ మేరకు జగన్ సూచించారు.

## ప్రభుత్వ వైద్య కేంద్రాలలో మెరుగైన వైద్యం అందించాలి

ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి

లింగంపల్లి గ్రామంలో పర్యటించిన డీఎంహెచ్ఓ,వైద్య అధికారులు





**హోళగుంద, మార్చ్ 4, ప్రజా జ్యోతి న్యూస్:–** ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రాలలో రోగులకు మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామం నందు ఆమె వైద్య అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వైద్యులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఏఎన్ఎమ్ లు, ఆశ వర్కర్లు ప్రతి గ్రామం నందు ప్రతి ఇంటికి వెళ్లి పారిశుద్ధ్యం, పరిశుభ్రం, ఆరోగ్యం తదితర వాటిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ముఖ్యంగా ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు ప్రభుత్వం అందించే వైద్య సేవలను అందించాలని సూచించారు.మలేరియా సబ్ యూనిట్ అధికారి మంజునాథ్, హెుళగుంద ప్రాథమిక వైద్యుడు న్యూటన్, సిబ్బందితో కలిసి పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు.వైద్యుల సలహాలను పాటించాలని,గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే చేపట్టాలని, గ్రామంలో వైద్యశిబిరంను వారం రోజులపాటు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.మంగళవారం అనారోగ్యంతో మృతిచెందిన శాంతి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ బాలిక లివర్ సంబంధిత జబ్బుతో మృతిచెందినట్లు తెలిపారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి సుధారాణి,అశా కార్యకర్తలు,గజ్జహళ్లి ప్రాథమిక వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా రోడ్డుపనులు!..

ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారికి!..

వినతి పత్రం!..

కదిలిన యంత్రాంగం!..

ప్రజాజ్యోతి పత్రికలో కథనం!..

**వి.ఆర్.పురం,మార్చి4(ప్రజాజ్యోతి):** గతప్రభుత్వహయాంలో మంజూరై,అర్థాంతరంగా నిలిచిపోయిన రహదారి పనులపై గిరిజనులు గళమెత్తారు. వి.ఆర్.పురం,మండలం ముల్లకనపల్లి పంచాయతీ పరిధిలోని పంచాయతీరాజ్ నిధులనుండి "వీరపాపనకుంట" నుండి గొల్లగూడెంవరకు ఉన్న రోడ్డు దుస్థితిపై సి.పి.ఎం,పార్టీ బృందం ఐ.టి.డి.ఏ, ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్(ఐ.ఏ.ఎస్) కి వినతి పత్రం సమర్పించింది. 2017–18 ఆర్థిక సంవత్సరంలో,అప్పటి తెలుగుదేశంప్రభుత్వ హయాంలో వీరపాపనకుంట (3 కిలోమీటర్లు) గొల్లగూడెం (1 కిలోమీటర్) గ్రామాలకు సంబంధించి రహదారి పనులకు అనుమతులు లభించాయని,అయితే,పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్లు కేవలం వెట్ మిక్స్ పోసి వదిలేశారని, అప్పటినుండి నేటివరకు ఆరోడ్డుపై తదుపరిపనులు జరగకపోవడంతో వర్షాకాలంలో బురదమయంగా,వేసవిలో దుమ్ముతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని ఆరోపించారు. స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఈప్రజా సమస్యను ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు, అధికారి దృష్టికితీసుకెళ్లడంలో ప్రజాజ్యోతి, పేపర్ ప్రచురణ, సి.పి.ఎం,పార్టీ నేతలుచొరవ, సి.పి.ఎం,నాయకులు సర్పంచ్ సవలం మారయ్య ఆధ్వర్యంలో సి.పి.ఎం,పార్టీ బృందం ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు, అధికారిని కలిసిపరిస్థితిని వివరించామని తెలిపారు.సి.పి.ఎం,పార్టీ జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, మాట్లాడుతూ,ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈరోడ్డు పనులను వెంటనేపునఃప్రారంభించి,పూర్తి స్థాయి బి.టి,రోడ్డుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డుసరిగ్గా లేకపోవడంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు రావడంలేదని,గిరిజన గ్రామాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోతున్నాయని వారు వివరించారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు అధికారి, సానుకూలంగా స్పందించారన్నారు. గతంలో నిలిచిపోయిన ఈపనుల వివరాలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో రోడ్డును సందర్శించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలోనే నిధులలభ్యతనుబట్టి పనులుమొదలు పెడతామని వారుహామీ ఇచ్చారు.గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల గిరిజన పల్లెలకు శాపంలా మారిన అసంపూర్తి రోడ్లను వెంటనే పూర్తి చేయాలి. పీ.ఓ స్పందించిహామీ ఇవ్వడం సంతోషకర మన్నారు.పనులు మొదలయ్యే వరకు మాపోరాటం ఆగదని సూచించారు.సర్పంచ్ సవలం మారయ్య,సి.పి.ఎం,పార్టీ జిల్లా నాయకులు సోయం చిన్నబాబు,ఈకార్యక్రమంలో సోయం భద్రయ్య,కామేష్, పి ముత్యాలరావు,దసరయ్య,రవ్వ చంద్రయ్య,కారం సుమన్, మీడియం సురేష్,కారం రమేష్, మోసం శేఖర్,తదితరులు పాల్గొన్నారు.











## బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ

విజయవంతంగా ముగింపు శిక్షణార్థులకు సర్టిఫికేట్ల ప్రదానం

**ఎమ్మిగనూరు మార్చ్ 04(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో నూనెగింజల మిషన్ ఆధ్వర్యంలో జాతీయ తేనెటీగ మండలి నిర్వహించిన శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపికైన 30 మంది రైతులు పాల్గొని తేనెటీగల పెంపకం, సంరక్షణ మరియు తేనె సేకరణ పద్ధతులపై సిద్ధాంతపరంగా మరియు ప్రాక్టికల్‌గా అవగాహన పొందారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న రైతులకు సర్టిఫికేట్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. ఎం. జాన్సన్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ఆర్.ఏ.ఆర్.ఎస్., నంద్యాల వారు మాట్లాడుతూ తేనెటీగలు పంటల పరాగసంపర్కంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. తేనెటీగల పెంపకం ద్వారా పంటల దిగుబడులు పెరగడంతో పాటు రైతులు తేనె ఉత్పత్తి ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు.డా. కె. రాఘవేంద్ర చౌదరి, ప్రోగ్రాం కోఆర్డినేటర్, కేవీకే బనవాసి మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతుల్లో తేనెటీగల పెంపకం చేపట్టడం ద్వారా నూనెగింజల పంటలలో పరాగసంపర్కం మెరుగుపడి ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని వివరించారు. రైతులు వ్యవసాయంతో పాటు తేనె ఉత్పత్తిని అనుబంధ ఉపాధిగా స్వీకరించడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా రాజకృష్ణ రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి మాట్లాడుతూ తేనెటీగల పెంపకం ఉద్యానవన పంటలలో పరాగసంపర్కాన్ని మెరుగుపరచి పంటల దిగుబడి మరియు నాణ్యత పెరగడానికి సహాయపడుతుందని చెప్పారు. ప్రభుత్వం తేనెటీగల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు పలు పథకాలను అమలు చేస్తోందని, రైతులు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా. కె. అశోక్ కుమార్ మరియు డా. బివి రవి ప్రకాష్ రెడ్డి, ఆర్.ఏ.ఆర్.ఎస్., నంద్యాల; డా. పి. సుజతమ్మ, కోఆర్డినేటర్, డి.ఏ.ఏ.టి.టి.సి., కర్నూలు; మాస్టర్ ట్రైనర్ వి. రమేశ్ మరియు కె.వికే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.






## ఆశా వర్కర్లపై అనుచిత వాక్యాలు చేసిన ఏఎన్ఎం విజయ్ భారతి పై చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో గుంతకల్లు ప్రభుత్వ హాస్పిటల్ డిడిఓ గంగాధర్ కి వినతి



**గుంతకల్లు మార్చి 4 ప్రజా జ్యోతి :** ఆశా వర్కర్లపై అనుచిత వాక్యాలు చేసిన ఏఎన్ఎం విజయ్ భారతి పై చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో గుంతకల్లు ప్రభుత్వ హాస్పిటల్ డిడిఓ గంగాధర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు మాట్లాడుతూ ఆశా వర్కర్లందరూ పనికి మించి శ్రమ, సేవ చేస్తుంటారు. అర్ధరాత్రి టైం లో కూడా గర్భిణీని స్త్రీలను హాస్పిటల్ కి తీసుకొని వచ్చి దగ్గరుండి డాక్టర్ తో మాట్లాడి ఎంతో బాధ్యతగా చూసుకునే ఆశా వర్కర్లు.. వారు చేసే సేవకు చాలీచాలని జీతాలతో వారి జీవనం కొనసాగిస్తుంటారు. కానీ ఏఎన్ఎం విజయ భారతి ఆశ వర్కర్లపై అనుచితంగా మాట్లాడుతూ మీకంటే షాప్ లో పనిచేసే వాళ్ళే బాగా పనిచేస్తారు మీకు 10,000 శాలరీ దండగ ,గవర్నమెంట్ కు లాస్ 5000 శాలరీ తీసుకొని షాప్ లో పనిచేసేవారు చాలా చక్కగా చేస్తారు మీకెందుకు ఇంత ఇంత ఎక్కువ శాలరీలు అంటూ వారిని కించపరుస్తూ మాట్లాడుం చాలా అన్యాయం దీని సిఐటియు గా ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నాం ఇలాంటి వారిపై తగు చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తున్నాం ఇలాంటివి పునరుద్ధరణ అయితే రాబోయే రోజుల్లో ఉద్యమాలకు సిద్ధమవుతా మని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మప్ప, నరసయ్య పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజన కుటుంబ పె కుటుంబాలకు జెకె ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఆర్థిక సహాయం




**చింతూరు.మార్చి 4 ప్రజా జ్యోతి :** మండలంలోని వివిధ కారణాలవల్ల మృతి చెందిన ఆదివాసి గిరిజన పేద కుటుంబాల వారికి గురువారం తెలుగుదేశం మండలాధ్యక్షులు జే కే సి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ 4 కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఒక్కొ కుటుంబానికి రూ 3000 వేల రూపాయలు చొప్పున అందజేశారు.చట్టి గ్రామానికి చెందిన సవలం లక్ష్మయ్య కుటుంబం పెద్ద మృతి చెందడంతో కూతురు గిరిజకు3 వేల రూపాయలు, చట్టి గ్రామానికి చెందిన చిచ్చడి గంగమ్మ మృతి చెందడంతో తు ర్రం చంద్రయ్యకు 3 వేల రూపాయలు అందజేశారు. రింగల గ్రామానికి చెందిన సోయం కాంతమ్మ మృతి చెందడంతో భర్త సోయం పంతులుకు మూడు వేల రూపాయలు అందజేశారు.చట్టి గ్రామానికి చెందిన సమ్మక్క కు 3 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనిగి చంద్రయ్య, తుర్రశీ చిన ముత్తయ్య. పీ. సాల్మాన్ రాజు, బొక్కిలి రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే కానుక

– ప్రముఖ పర్యావరణ వేత్త భాస్కర్ నాయుడు

–పచ్చందనాన్ని కాపాడడమే మనం పుట్టిన ఊరికి సురక్షితం

–ప్రకృతి మన జీవనాధారం పరిరక్షణనీ మన భవిష్యత్తు



**బుక్కపట్నం: ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: మార్చి 4:

శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం పట్టణంలోని డైట్ కళాశాలలో బ్రహ్మ శక్తి ప్రకృతి పై అవగాహన అన్న అంశంపై ప్రిన్సిపల్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు హాజరయ్యారు ఈ సందర్భంగా డైట్ కళాశాలలో చదువుకునే విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా మారుతారని కనుక ముందుగా తమరే బ్రహ్మ జ్ఞానం, ప్రకృతి శక్తులు తెలుసుకోవాలని అప్పుడే మీరు విద్యార్థులకు సరైన బోధన చేయగలరని వారు తెలియజేశారు ఈ సందర్భంగా ప్రతి మనిషి జీవించడానికి కావాల్సిన అన్నము నీళ్ల గాలి దేనివల్ల వస్తున్నాయి అన్న అంశంపై పూర్తి వివరణ కల్పించారు తదనంతరం తద్వారా పొందిన బ్రహ్మ శక్తిని అనవసరమైన కార్యకలాపాలకు వినియోగించి వృథా చేసుకోకూడదని చెడు వినటం చూడటం మాట్లాడటం వంటి దుస్కార్యాల ద్వారా శక్తిహీనులై పరీక్షలలో సమాజంలో ఉత్తీర్ణులు కాలేరని తెలియజేశారు. భవిష్యత్తులో మీరందరూ ఉపాధ్యాయులుగా వెళతారు కనుక అధిక జ్ఞానం, అతీత శక్తులు పొందే విద్యలు తెలుసుకొని ఐక్యా పెంచుకొని ఉన్నత స్థాయికి చేరుకొని విద్యార్థులందరినీ జ్ఞానవంతులుగా మార్చాలని అందుకు అవసరమైన యోగ విద్యలను నేర్పించారు. విద్యార్థులు అందరూ చెడు మార్గం వైపు ప్రయాణించ రాదని వ్యసనాలకు లోను కాకూడదని గుర్తు చేశారు. తదనంతరం విద్యార్థులు సైతం తెలుసుకున్న జ్ఞానాన్ని జీవన పర్యంతం పాటిస్తామని ప్రమాణం చేస్తూ తిరిగి చెబుతూ భాస్కర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు ఆనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# కనిగిరి సబ్ - డివిజన్లోని కనిగిరి సర్కిల్ కార్యాలయం మరియు పోలీసు స్టేషన్లను తనిఖీ చేసిన మార్కాపురం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు,ఐ.పి.ఎస్

శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా ఎస్పీ

నేరాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

సాంకేతిక టెక్నాలజీ పై అవగాహన పెంచుకుంటూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదారులకు భరోసా కలిగేలా విధులు ఉండాలి: జిల్లా ఎస్పీ






**కనిగిరి మార్చి 4 ప్రజాజ్యోతి :** సాధారణ తనిఖీల్లో భాగంగా కనిగిరి, హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్లను మరియు కనిగిరి సర్కిల్ కార్యాలయమును బుధవారం జిల్లా ఎస్పీసందర్శించి, స్టేషన్ స్థితిగతులు మరియు సిబ్బంది పని తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణంతో పాటు మహిళా సహాయక కేంద్రం, రిసెప్షన్ కౌంటర్ స్టేషన్ ల పరిసరాలను పరిశీలి ంచారు. అలాగే స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు, సీడీ ఫైల్స్ సహా పలు రికార్డులను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ పరిరక్షణ, నేర నివారణకు చేపడుతున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అలాగే పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల స్థితిగతులను పరిశీలించి, వాటి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి ఫిర్యాదుదారులకు త్వరిత పరిష్కారం అందించాలని ఆదేశించారు. ప్రతి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సీ.డి. ఫైల్లో సక్రమంగా నమోదు చేసి దర్యాప్తు ప్రక్రియ సజావుగా సాగేలా, దర్యాప్తు నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త చట్టాలప్రకారం రిజిస్టర్లను కూడా కొత్త ప్రోఫార్మా ప్రకారం జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. బహిరంగ మద్యపానం జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి అవసరమైన తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ గారు అధికారులకు సూచించారు. అలాగే ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బహిరంగ మద్యపానాన్ని నియంత్రించడం ద్వారా నేరాల శాతం గణనీయంగా తగ్గుతుందన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపడుతూ నిరంతరం ప్రమాదాలు జరిగే ప్రాంతాలను, జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, బారికేడ్స్, రేడియం స్టిక్కర్స్ తో కూడిన డ్రమ్ములు ఏర్పాటుచేయాలని, వివిధ శాఖల సమన్వయముతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలి. రోడ్డు మరియు ట్రాఫిక్ భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించాలని, ఎన్ఫోర్స్మెంట్ ను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. కేసుల దర్యాప్తులో సిబ్బందిని కూడా భాగస్వాములను చేసి వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే పాత నేరస్థులు, చెడు నడతకలిగిన మరియు అనుమానితులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి జీవన విధానం తదితర విషయాలను తెలుసుకోవాలని, వారి కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు.ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ సమర్ధవంతంగా విధులు నిర్వహించేలా పలు సూచనలు చేశారు. అలాగే ప్రతిరోజు పై అధికారుల నుంచి వచ్చే ఆదేశాలను క్రింది స్థాయి సిబ్బందికి సమర్థంగా తెలియజేయాలని, ఆదేశాలకు అనుగుణంగా సిబ్బంది విధులు నిర్వర్తించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.మహిళాలు, పిల్లలు భద్రతాకు శక్తి టీములు సమర్ధవంతంగా విధులు నిర్వహించే విధంగా మరియు సైబర్ నేరాలు, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు గ్రామా/వార్డులకు వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. ఆయా ప్రదేశాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను కోర్టు అనుమతి తీసుకుని వాటిని డిస్పోజ్ చేయాలని సిబ్బందికి ఆదేశించారు.జిల్లా ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, కనిగిరి సీఐ యు.శ్రీనివాసులు, పామూరు సీఐ యం.శ్రీనివాసులు, కనిగిరి ఎస్సై జి.సందీప్, హనుమంతునిపాడు ఎస్సై మాధవరావు మరియు సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థినులకు 'ఆత్మరక్షణ' కవచం.. మహిళా రక్షణే ధ్యేయం

సీఐ కన్నపరాజు, ఎస్సై అప్పలరాజు

ఎటపాక కేజీబీవీలో ఘనంగా సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ





**ఎటపాక, మార్చి 04 (ప్రజాజ్యోతి)** :మహిళా సాధికారత వారోత్సవాలను పురస్కరించుకుని, ఎటపాక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు ప్రత్యేక ఆత్మరక్షణ శిక్షణా తరగతులు నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. కన్నపరాజు, ఎస్సై జి. అప్పలరాజు ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ కన్నపరాజు మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అయితే తమ రక్షణ విషయంలో కూడా అంతే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆపద సమయంలో భయం వీడి, ఆత్మవిశ్వాసంతో ఎదురుదాడి చేయడమే ఆత్మరక్షణలో కీలకమని ఆయన పేర్కొన్నారు. కేజీబీవీ విద్యార్థినులకు భద్రాచలం నుండి ప్రత్యేకంగా విచ్చేసిన ప్రముఖ కరాటే మాస్టర్ శేఖర్ శిక్షణ ఇచ్చారు.ఎస్సై అప్పలరాజు మాట్లాడుతూ, ఆపదలో ఉన్నప్పుడు మహిళలు 'డయల్ 100' , శక్తి యాప్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. శిక్షకుడు శేఖర్ విద్యార్థినులకు శత్రువుల నుండి తప్పించుకునే మెళకువలు, పంచ్లు, కిక్కులు మరియు వివిధ రకాల డిఫెన్స్ టెక్నిక్స్ను ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించారు. ఎటపాక పోలీస్ శాఖ చొరవతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆత్మరక్షణ మెళకువలు నేర్చుకోవడం వల్ల తమలో ధైర్యం పెరిగిందని పలువురు విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చలోవిజయవాడలో కదం తొక్కిన అనంత ఉమ్మడి జిల్లాల జర్నలిస్టులు

పలు డిమాండ్లతో మంత్రికి వినతి

త్వరలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం




**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 04) :** రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపి డబ్ల్యూ జె ఎఫ్ ) ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ( ఏపీ బీజేఏ) చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి బుధవారం ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు షఫీవుల్లా ఆధ్వర్యంలో నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవయ్య ఉద్యానవనం నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు జరిగిన మహా ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ జరిగిన బహిరంగ సభలో నాయకులతో కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సమాచార శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొల్లు పార్థసారథికి వినతిని అందించారు. దీనిపై స్పందించిన మంత్రి సమస్యలు అన్నిటిని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకులు శివప్రకాష్, తలారి రామాంజనేయులు,ఎక్కలూరురామాంజనయులు,సుధాకర్,డేవిడ్,బన్సీలాల్ నాయక్,షబ్బీర్, నాగేంద్ర, మురళి, డేవిడ్,రంగనాథ్, ఆదినారాయణ, కన్నా, పుల్లయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

– చదువుతోనే మంచి భవిష్యత్

– 5 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు ఏం వాగ్దేవి , పట్నాన రాజారావు ,రిటైర్డ్ హెచ్.ఎం కోరుకొండ విజయ్ కుమార్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల విద్యాశాఖ అధికారులు ఏం వాగ్దేవి , పట్నాన రాజారావు ,రిటైర్డ్ ఉపాధ్యాయులు కోరుకొండ విజయ్ కుమార్ అన్నారు. పొందూరు మం డల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల 1 నందు ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికా రులు 1,2 ఏం వాగ్దేవి , పి రాజారావు , పూర్వ ప్రధాన ఉపాధ్యాయులు కోరుకొండ విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత భవిష్యత్ సాధ్యమన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ కె శ్రావణి ,ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు వి శరత్ బాబు , ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు ,సి.ఆర్.ఎం.టి చంద్రశేఖర్ , ఎం.ఆర్.వి సిబ్బంది ,ఎం.ఎల్ హెచ్.పి రమాదేవి ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# అమరావతిలో కదం తొక్కిన శిరివెళ్ల జర్నలిస్టులు.

జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలి : సల్లెపల్లె మల్లికార్జున రెడ్డి




**శిరివెళ్ళ మార్చి 04 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) పిలుపుమేరకు ఆళ్లగడ్డ తాలూకా ప్రధాన కార్యదర్శి సల్లెపల్లె మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలి వెళ్లిన శిరివెళ్ల జర్నలిస్టులు అమరావతిలో కదం తొక్కారు.న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని ఎస్ మల్లికార్జున రెడ్డి ప్రసంగించారు.జర్నలిస్టుల చలో విజయవాడ' కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన భారీ ర్యాలీలో శిరివెళ్ల జర్నలిస్టులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులంతా ర్యాలీగా ప్రారంభమై విజయవాడలోని రాఘవయ్య పార్కు నుండి బందరులాకులు, పాతబస్టాండ్ మీదుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీతో జర్నలిస్టులు కథం తొక్కారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని, ఆరోగ్య బీమా పథకానికి తోడుగా ప్రతి ఆరు నెలల కొకసారి జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షల సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని, జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, ఇతర సదుపాయాలపై అధ్యయనానికి మీడియా కమిషన్, వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని కోరారు.జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు హైపవర్ కమిటీలను, మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్మిక బీమా సదుపాయం వర్తింపజేయాలని, రైల్వే ప్రయాణంలో రాయితీని కొనసాగించాలని కోరారు.ర్యాలీ అనంతరం కళాక్షేత్రంలో నిర్వహించిన బహిరంగ సభలో సల్లెపల్లె మల్లికార్జున రెడ్డి జర్నలిస్టుల్లో చైతన్యం ఉప్పొంగే ఉర్రూతలూగే ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మండల అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలో వెలుగు చూస్తే నాకు కళ్ళు మంట: అధికార నాయకుడు



**గోపవరం మార్చి 4 (ప్రజా జ్యోతి న్యూస్) :** పుట్టాయ పల్లె పంచాయతీ గొడుగునూరు గ్రామ ఎస్సీ కాలనీ లో కొత్తగా కరెంటు లైన్ ఇచ్చారు కొత్తగా ట్రాన్స్ఫార్మ్ సెట్టింగ్ ఏర్పాటు చేశారు. కానీ కరెంటు ఇవ్వడం మరిచారు ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడంలో జాప్యం చూపిస్తున్నారు. కరెంటు ఎందుకు లైనుకు ఇవ్వడం లేదని అడిగితే అధికార పార్టీ నాయకుడు ఎస్సీ కాలనీకి కొత్త లైనుకు కరెంటు ఇచ్చేది లేదు అని సశేమేరా కుదరదు అని అన్నాడంట. ఎందుకో ఎస్సీ కాలనీ మీద అంత వివక్ష. ఇలా పక్షపాతంగాచూసుకుంటూ వెళితే రాబోయే ఎన్నికలలో పరభవం పొందుతారు తస్మాత్ జాగ్రత్త సుమీ. జయ అపజయాలు గ్రామాల నుండే మొదలవుతాయి. కాస్త జాగ్రత్తగా ఆలోచించండి..

**నాయకులు గ్రామ అభివృద్ధికి దగ్గరగా ఉండండి..** రాబోయే ఎన్నికలలో ప్రజలు మీకు దగ్గరవుతారు అంతేకానీ గ్రామ అభివృద్ధిని కుంటుపరిస్తే. రాజకీయం కుంటిదై పోతుంది,.ప్రజలు మీకు దూరమైపోతారు అది గుర్తించుకొని మీరు మసులుకుంటే మంచిది. రాబోయే ఎన్నికలలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి మీరువెళ్ళినప్పుడు ప్రజలు నిలదీసే అవసరం లేకుండా మిమ్మల్ని అభిమానంగా చూసే పద్ధతిని ఏర్పరచుకోండి కాదు కూడదు నేనింతే అంటే ప్రజలు కూడా బాగా గమనిస్తూనే ఉన్నారు. కాస్త జాగ్రత్తగా వ్యవహరించండి .పిల్లి కళ్ళు మూసుకొని ఎవరు చూడలేదని పాలు తాగి చందంగా ఉంటే. కుదరదు... నువ్వు కళ్ళు మూసుకుంటే సరిపోదు మిగతా వాళ్ళు చూస్తున్నారు అని గమనించు.

నువ్వు ఆఫీసుల దగ్గర కాంట్రాక్టర్ దగ్గర ఎస్సీ కాలనీకి నాకు తెలియకుండా కరెంటు లైన్. కరెంటు ఇవ్వకూడదు. అని చెప్పి హుకుం జారీ చేసి. ఏమీ తెలియనీ అమాయకుడు లాగా ఉంటే జనాలు ఏమి పిచ్చోళ్ళు కాదు. నువ్వు చెప్పే ప్రతి మాట నిమిషంలోపు వ్యవధిలో అందరికీ తెలిసిపోతుంది ఈ విషయం ఆ కాలనీ వాళ్లకు తెలియకుండా ఉంటుందనుకుంటున్నావా........100 మంది ప్రజలు నిన్ను అనుసరిస్తున్నారంటే నువ్వు ఒక గొప్ప నాయకుడు అని.అదే నువ్వు ఇలాంటి చెడు చేస్తున్నవని వారికి తెలిస్తే నీవు వారి దృష్టిలో ఏమవుతావో నువ్వే ఆలోచించుకో.ఇప్పటికైనా ఈ తప్పును సరిదిద్దుకో. ఓ నాయకుడా.త్వరలో ఆ గ్రామస్తులు పై అధికారులను కలవబోతున్నారు.

## శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రంలో కళ్యాణ మండప నిర్మాణానికై కృషి చేయాలి

– సత్రం అధ్యక్షుడు శెట్టి విజయ్ కుమార్

– బలిజ సంఘీయుల సర్వసభ సమావేశంలో సత్రం అభివృద్ధి, కళ్యాణ మండపం ఏర్పాటుపై చర్చించిన సభ్యులు




**ఆళ్లగడ్డ మార్చి 04 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన అహోబిలంలోని శ్రీ కృష్ణ దేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రం లోని కళ్యాణ మండపం మరియు సత్రం అభివృద్ధి కొరకు కమిటీ సభ్యుల తో బుధవారం సర్వ సభ సమావేశం సత్రం అధ్యక్షుడు, బలిజ సంఘం నాయకుడు శెట్టి విజయ్ కుమార్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు, బలిజ సంఘీయులు సర్వసభ సమావేశంలో పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా సత్రం అధ్యక్షుడు శెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రంలో కళ్యాణ మండప నిర్మాణానికై కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరూ ఐక్యమత్యంతో ముందుకెళ్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సత్రం అభివృద్ధికి మీ విలువైన సలహాలు, సూచనలు తెలియజేయాలని సభ్యులను కోరారు. అలాగే మహిళా కమిటీ సభ్యులు కూడా సంఘంలో ఉండాలని, వారు సేవలు అందించాలని కోరారు. బలిజలు అన్ని రంగాల్లో రాణించాలని, బలిజల అభివృద్ధికి తమవంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని శెట్టి విజయ్ కుమార్ తెలిపారు. అనంతరం కళ్యాణ మండపం కోసం విరాళాలు సేకరించిన బలిజ వాలంటీర్లను సత్రం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## ఐఎంఏ ఆధ్వర్యంలో అవయవ దానం పై అవగాహణా కార్యక్రమం



**మార్చి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** బుధవారం స్థానిక ఐఎంఏ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అవయవ దానం పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈనెల 8వ తేదీ ప్రొద్దుటూరు లో ఐఎంఏ, ప్రొద్దుటూరు డాక్టర్ల సహకారంతో కొవ్వూరు గ్రాండ్ అధినేత కొవ్వూరు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక జమ్మల మడుగు రోడ్డు లోని మార్కెట్ యార్డ్ నుండి ఐఎంఏ భవనం వరకు తొలిసారి అవయవ మార్పిడి చేసిన వ్యక్తి మహాదేవుడని, వినాయకుడికి శిరస్సు మార్చారని, 17వ శతాబ్దంలో ఈజిప్ట్ లో, 19వ శతాబ్దంలో కిడ్నీ, కాలేయ మార్పిడి జరిగాయని వివరించారు. కాగా అవయవ దానం చేసేందుకు ఇటీవల కాలంలో చాలామంది ఆసక్తితో వున్నా చేసే మార్గం తెలియదని, ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమ నిర్వహణ ప్రశంసనీయమన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు కొవ్వూరు రమేష్ రెడ్డి మాట్లాడుతూ 2003లో తనకు లివర్ మార్పిడి జరిగిందని, 2007లో కిడ్నీ మార్పిడి జరిగిందని వివరించారు. తనకు కాలేయం అందించిన యువతి జ్ఞాపకార్థం ట్రస్ట్ ఏర్పాటు చేసి మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు, కుట్టు మిషన్ల పంపిణీ, పలు అవగాహన కార్యక్రమాలు చేశానని, గత సంవత్సరం 3కె, 5కె రన్ నిర్వహించామని, ఈ సంవత్సరం ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. అవయవ దానం చేయదలచిన ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఫాం లో సంతకం చేయాలని కోరారు. అనంతరం ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవయవ దానానికి ముందుకు రావాలని సూచించారు. అవయవదానం చేసే వారికి ప్రభుత్వం తరపున ప్రోత్సాహం వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ట్రెజరర్ డాక్టర్ సురేష్ శ్రీనివాస్, డాక్టర్ త్యాగరాజ రెడ్డి పాల్గొన్నారు.

## లక్ష్మీపాలెం గ్రామంలో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్

– రోడ్లకు ఇరువైపులా ఉన్న పేడ దిబ్బలను తక్షణమే తొలగించాలి

– సీఐ బి.రామకృష్ణ.




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ మండలం, లక్ష్మీపాలెం గ్రామంలో బుధవారం సాయంత్రం పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. బద్వేల్ ఇన్స్పెక్టర్ బి. రామకృష్ణ పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రధాన రహదారులు మరియు నివాస ప్రాంతాలలో కాలినడకన పర్యటించారు.ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ మాట్లాడుతూ గ్రామస్తులు తమ పశువుల పేడను రోడ్లకు ఇరువైపులా దిబ్బలుగా వేయడం వల్ల రహదారులు ఇరుకుగా మారి వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని గుర్తించామన్నారు.అంతేకాకుండా, వర్షం పడినప్పుడు ఈ పేడ రోడ్డుపైకి విస్తరించి వాహనాలు జారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రోడ్లకు ఇరువైపులా ఉన్న పేడ దిబ్బలను 24 గంటల్లోగా యజమానులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమించి రహదారిని ఆక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పరిసరాల పరిశుభ్రత పాటించని పక్షంలో జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు.గ్రామస్తులు మరియు రైతులు పోలీసులకు సహకరించి, రహదారులు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.

# జీవి ప్రవీణ్ చేసిన ఆరోపణలకు రసూల్ గౌస్ వివరణ!

**మార్చి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** టిడిపి నాయకులు రసూల్ గౌస్ బుధవారం స్థానిక చౌడేశ్వరి నగర్ లోని ఆయన కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి అనుచరులు అవినీతికి పాల్పడరన్నారు. ప్రొద్దుటూరు లో మార్క్ పెడ్ సుధాకర్ ఆధ్వర్యంలో వుందని, ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ కు జిల్లా అధికారుల పర్యవేక్షణ వుందని, తాను ఎమ్మెల్యే ఆదేశాలతో అక్కడ పనులు చూస్తున్నానని వివరించారు. ప్రవీణ్ కు ఎవరో తప్పుడు సలహాలు ఇచ్చారని, ఆయన వ్యాఖ్యల వలన పార్టీ కి నష్టమన్నారు. ఎన్నికల సమయంలో తాను టిడిపి తరపున ప్రచారంలో పాల్గొన్నానని, వైసీపీ వారు తనను ఆ కారణంగానే ఉద్యోగం నుంచి తొలగించారని, తిరిగి కూటమి ప్రభుత్వం రాగానే తాను ఉద్యోగంలో చేరానని తెలిపారు.



నారా లోకేష్ స్ఫూర్తితో తాను ప్రొద్దుటూరు లో సంక్రాంతి సంబరాల పేరుతో క్రీడా పోటీలు నిర్వహించానని గుర్తు చేశారు. అదేవిధంగా మార్క్ ఫెడ్ సుధాకర్ కూడా ఆయనకు జిల్లా మొత్తం జరిగిన విధంగానే ప్రొద్దుటూరు లో జరుగుతుందని మాత్రమే తెలిపారన్నారు. పార్టీ కి నష్టం కలిగేలా తాను ప్రవర్తించనని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రవీణ్ సానపురెడ్డి ప్రతాప్ రెడ్డి తో కలిసి వున్నట్లు తన వద్ద ఆధారాలున్నాయన్నారు. తాను అవినీతికి పాల్పడినట్లు ఆరోపించిన ప్రవీణ్ తన బ్యాంక్ ఖాతా తీసికొని వివరాలు సరి చూసుకోవాలన్నారు. తాను చేసే ప్రతి కార్యక్రమం పార్టీ కి తెలుపుతానన్నారు. రైతులను గౌరవించే వరద అనుచరులుగా రైతులను ఇబ్బంది పెట్టమని, యువతపై బురదజల్లడం టిడిపి మాజీ ఇంచార్జ్ గా ప్రవీణ్ కు సరికాదన్నారు. సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ నియామల ప్రకారమే తాము పనిచేస్తున్నామని, హమాలీ ఖర్చు రైతులే భరించాలన్నారు. తాము 200 రూపాయలు బ్యాగ్ వసూలు చేసినా, అధికంగా శనగలు తీసుకున్నా నిరూపించాలని, తాము తప్పు చేసి వుంటే చట్టపరమైన చర్యలకు సిద్దమన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఆటో డ్రైవర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీస్ అధికారులు



**మార్చి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు బుధవారం కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కడప డి.ఎస్.పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, కడప ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సి.ఐ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎర్రగుంట్ల పట్టణంలో సి.ఐ విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు కౌన్సిలి ంగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు. యూనిఫామ్ తప్పనిసరిగా ధరించి ఆటో నడపాలి. రాంగ్ రూట్ లో వెళ్ళరాదు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. తప్పనిసరిగా ఇన్స్యూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి. డ్రైవర్ సీటు ప్రక్కన అదనపు సీట్లు పెట్టుకొని ప్రయాణికులను ఎక్కించుకోరాదు. మోటార్ వాహనాల చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించా లి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ ర్యాలీ లో పాల్గొన్న నాయకులు




**ఆళ్లగడ్డ మార్చి 04 ప్రజా జ్యోతి న్యూస్ :** విజయవాడలో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ ర్యాలీ సమావేశంలో నంద్యాల జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పాల్గొన్నారు. బుధవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ర్యాలీ నిర్వహించారు అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు విలేకరుల సమస్యలను మంత్రి కొలుసు పారసారథి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి పార్థసారథి జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నంద్యాల జిల్లా కన్వీనర్ జి .మద్దయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు ముల్లా నిజాముద్దీన్, డి. మౌలాలి, నంద్యాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్, ట్రెజరర్ మస్తాన్, ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యక్షులు గంటా చిన్న నాగయ్య, నాగ మద్దిలేటి, ఓ.వి.నరసింహులు, ఇస్మాయిల్ బేగ్ , బనగానపల్లె నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి, పి. పి. నాయుడు, టీవీ9 జవహర్, నియోజకవర్గ కార్యదర్శి షాషా వలి, నియోజకవర్గ ట్రెజరర్ అవుకు శ్రీనివాసులు, మండల గౌరవ అధ్యక్షులు రఘురామిరెడ్డి, అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు మధు, కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడా స్ఫూర్తితో మెలగటం ముఖ్యం. డాక్టర్ జమాల్ ఖాన్.



**చింతూరు.మార్చి 4 ప్రజాజ్యోతి :** యువత క్రీడా స్ఫూర్తితో మెలగడం ముఖ్యమని జెకే సిటీ చైర్మన్,మండల తెలుగుదేశం అధ్యక్షులు జమాల్ ఖాన్ పేర్కొన్నారు. వేగి తోటలో క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన అనంతరం క్రీడా యువతను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడా స్ఫూర్తితో మెలగడం ముఖ్యమని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని ఇస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడల అభివృద్ధికి యువత సంక్షేమానికి తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చింతూరు మండల నాయకులు, మల్లెల వెంకటేశ్వర్లు,పసుపులేటి సల్మాన్ రాజు,కట్ట శంకర్ నిర్వాహకులు శేఖర్,రాజ్ కుమార్,ముత్తయ్య ,గ్రామ పెద్దలు, క్రీడా అభిమానులు తథితరులు పాల్గొన్నారు

## ఫుట్ పాత్‌లపై వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవు

అర్బన్ సీఐ రామకృష్ణ, ఎస్సై కొండారెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 3 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ పట్టణంలోని రైతుబజార్ వద్ద రోడ్డుపై వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న వ్యాపారస్తులకు మంగళవారం నాడు బద్వేల్ పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. అర్బన్ సీఐ రామకృష్ణ ఎస్సై కొండారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యాపారస్తులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ.. ప్రధాన రహదారిపైకి వచ్చి వ్యాపారాలు చేయడం వల్ల వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ఎవరైనా సరే ఫుట్ పాత్‌లను ఆక్రమించకుండా, వారికి కేటాయించిన లోపలి ప్రదేశాల్లోనే తమ వ్యాపారాలను నిర్వహించుకోవాలని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమించి రోడ్డుపైకి వచ్చే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, జరిమానాలు విధిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రతి ఒక్క వ్యాపారస్తుడు పోలీసులకు సహకరించాలని వారు కోరారు.

## వేట్లపాలెం బాధితులకు 25 కేజీల బియ్యం,రూ.25 వేలు అందచేసిన తుమ్మల బాబు,నిమ్మకాయల రంగనాగ్

--కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**కాకినాడ జిల్లా : మార్చి 04 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రం పేలుడు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు ఆదుకుంటున్నారని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు.బుధవారం వేట్లపాలెం గ్రామం మరియు సామర్లకోట పట్టణం కుమ్మరి వీధిలో వేట్లపాలెం బాణసంచా పేలుడు ప్రమాదంలో మృతి చెందిన 23 కుటుంబాలకు కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 కేజీలు బియ్యం బస్తా మరియు 25 వేల రూపాయలు నగదు అందజేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.వేట్లపాలెం సాయిబాబా గుడి వద్ద కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్,డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ ఘటన జరిగిన 24 గంటలు లోపే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపు నుండి 20 లక్షల రూపాయలు చెక్కు అందడం జరిగిందని అదేవిధంగా వారికి ఉండడానికి నివాసం మరియు పిల్లల చదువుకి ప్రభుత్వం బాధ్యత తీసుకుందని వెల్లడించారు.ఈ ఘటన విషయం తెలుసుకుని వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వెంటనే వేట్లపాలెం గ్రామానికి వచ్చి బాధితుల కుటుంబాలతో మాట్లాడి వారికి తగిన న్యాయం చేయడం జరిగిందని తెలిపారు.రైస్ మిల్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు అండగా ఉండి నిత్యావసర సరుకులు అందించడం వాళ్లకి సాయం చేసిన వారు అవుతారని తెలిపారు.

## పోతులూరు గ్రామంలో మురళిరాజు పర్యటన




**కాకినాడ జిల్లా .ప్రత్తిపాడు మండలం. మార్చి 04 (ప్రజా జ్యోతి రిపోర్టర్) :** కాద దయావతి గారిని పలకరించిన మురళిరాజు ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామంలో పాస్టర్ కాద ఎలీషా భార్య దయావతి ఇటీవల కాలంలో ఆపరేషన్ చేయించుకున్నారని దయావతిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని వారి ₹5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ఆ నిరుపేద కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఉ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఉ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు.ఈ కార్యక్రమంలో పోతులూరు సర్పంచ్ బొండి రాంబాబు ,శెట్టి సత్తిబాబు ,ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు ,చెక్కపల్లి నాగేశ్వరరావు ,ఎలుగుబంటి బాబ్జి ,మాజీ ఉప సర్పంచ్ పంచాది చంటిబాబు ,మాజీ ఎంపీటీసీ రేఖ కృష్ణ ,చీపి నాగేశ్వరరావు ,ముప్పిడి కృష్ణ ,మాది నాగేశ్వరరావు , పలివెల రామ్మోహన్ ,దాడిశెట్టి రెడ్డి ,కోలా తాతబాబు ,యాళ్ల ఏసు ,దాడి పుత్రయ్య ,అంబటి గణేష్ , వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సముద్ర మొక్కల పెంపకంతో మత్స్యకార మహిళలకు ఆదాయవృద్ధి

-- జిల్లా కలెక్టర్

**బాపట్ల మార్చి 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సముద్ర మొక్కల పెంపకం ద్వారా మత్స్యకార మహిళల తలసరి ఆదాయం గణనీయంగా పెరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అందించే ఈ సాగు విధానం మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతోందని ఆయన పేర్కొన్నారు.చిన్నగంజాం మండలం పెద్దగంజాం ఏటుమెగ గ్రామ తీరప్రాంతంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన సముద్ర మొక్కల పెంపక యూనిట్‌ను కలెక్టర్ బుధవారం పరిశీలి ంచారు. సాగు విధానం, ఉత్పత్తి స్థాయులు, మార్కె టింగ్ అవకాశాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్స్యకార మహిళలు పొందుతున్న ఆదాయంపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోషక విలువలు అధికంగా ఉన్న సముద్ర మొక్కలను ఔషధాలు, ఆహార పదార్థాల తయారీలో విస్తృతంగా వినియోగిస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో, సెర్ప్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తున్నదన్నారు. సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో



ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని వివరించారు. వరి పంట మాదిరిగానే సముద్రంపై ఈ పంట సాగు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ సాగుకు అవసరమైన పెట్టుబడి నిధిని సెర్ప్ ద్వారా ప్రభుత్వమే అందజేస్తోందన్నారు. కేవలం 45 రోజుల్లో ఈ పంట కోతకు సిద్ధమవుతుందని తెలిపారు. చేపల వేట నిషేధ కాలంలో మహిళలకు ఈ సాగు ఉపాధి అవకాశంగా మారుతోందన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సీఎంసిఆర్ఐ (సీఎం సిఆర్ఐ) శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ మాట్లాడుతూ, పెద్దగంజాం తీరప్రాంతంలో గడిచిన కొంతకాలంగా పరిశోధనలు నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రాంతాన్ని అధిక దిగుబడి వచ్చే ప్రాంతంగా గుర్తించామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి నివేదించగా వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి యూనిట్ మంజూరు చేసినట్లు వివరించారు.సముద్రంలోని విలువైన లవణాలను ఈ మొక్క గ్రహించడం వల్ల అధిక పోషకాలు కలిగి ఉంటుందని, ఈ మొక్కల నుంచి 'కపాఫైకస్' బయో ఫార్ములా తయారు చేస్తున్నట్లు తెలిపారు. కరాజీనా ఉత్పత్తి అధికంగా లభిస్తున్నట్లు పరిశోధనల్లో తేలిందన్నారు. ఒక యూనిట్ ద్వారా ఇప్పటికే 50 టన్నుల ఉత్పత్తి సాధించామని, ఒక్క టన్ను ధర సుమారు రూ.50 వేలుగా ఉన్నట్లు వివరించారు. ఒక్క మహిళకు 8 క్లస్టర్లు వేసుకునే అవకాశం ఉందని చెప్పారు. 8 మీటర్ల చొప్పున 8 ప్లాస్టిక్ పైపులతో గడులుగా ఏర్పాటు చేసి, ఒక్కో గడికి 12 మీటర్ల వెడల్పుతో వలలు, ట్యూబ్ నెట్ ద్వారా సాగు చేయవచ్చని వివరించారు. ప్రస్తుతం 32 మంది మహిళలు ఈ యూనిట్లలో పనిచేస్తున్నారని తెలిపారు. మార్కెట్లో ఈ మొక్కలకు మంచి డిమాండ్ ఉందన్నారు .పరిశీలనలో డిఆర్డిఏ పీడీ బి. సింగయ్య, చీరాల ఆర్డీవో టి. చంద్రశేఖర్, తహసీల్దార్, ఎంపీడీవో, ఏపీఎం సుబ్బారావు, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ వాహనాల రాకపోకలతో దెబ్బతిన్న రహదారి

పెద్ద కాలువ వద్ద ప్రమాదకర గుంత

రాత్రి వేళ ప్రమాదాలకు అవకాశం

వెంటనే మరమ్మతులు చేయాలని గ్రామస్తుల డిమాండ్



**మార్చి 4 మైలవరం( ప్రజా జ్యోతి) న్యూస్ :** కడప జిల్లా మైలవరం మండలం దొడియం నుండి వద్దిరాల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి దుస్థితికి చేరుకుంది. ఇటీవల సోలార్ ప్రాజెక్టుకు సంబంధించిన భారీ వాహనాలు తరచుగా ఈ మార్గంలో సంచరించడంతో రహదారి పాడైపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ రహదారిలో ఉన్న పెద్ద కాలువ బ్రిడ్జి సమీపంలో రహదారి కోసుకుని గుంత ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ మార్గంలో ప్రతి రోజు ద్విచక్ర వాహనాలు, ఆటోలు మరియు ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే రహదారి దెబ్బతినడంతో ప్రయాణికులు భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అక్కడికి చేరుకున్నప్పుడు జాగ్రత్తగా వెళ్లకపోతే కిందపడే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు.రాత్రి సమయంలో గుంత స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశముందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొందరు వాహనదారులు అక్కడ ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఈ మార్గం పలు గ్రామాల ప్రజలకు ముఖ్యమైన రహదారి కావడంతో వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పెద్ద కాలువ వద్ద దెబ్బతిన్న రహదారిని తక్షణమే మరమ్మతు చేసి వాహనదారులకు సురక్షిత ప్రయాణం కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రత్తిపాడులో వరుపుల రాజా వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

-- రాజా ఘాట్ వద్ద ఎమ్మెల్యే సత్యప్రభ నివాళులు

--రాజన్న యువసేన ఆధ్వర్యంలో మహా అన్నదానం

--ప్రారంభించిన ఎమ్మెల్యే తనయుడు సాయి తర్షిత్

--200 మంది మహిళలకు చీరలు పంపిణీ

**కాకినాడ జిల్లా మార్చ్ 4 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** దివంగత టీడీపీ నేత,ఆప్కాబ్ మాజీ వైస్ చైర్మన్ వరుపుల రాజా 3వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో కూటమి శ్రేణులు,రాజన్న అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పెదశంకర్లపూడిలో ఆయన ఘాట్ వద్ద ఎమ్మెల్యే సత్యప్రభ రాజా, వారి తనయుడు చిరంజీవి సాయి తర్షిత్.. కుటుంబ సభ్యులతో,టీడీపీ శ్రేణులతో కలిసి ఘన నివాళులు అర్పించగా,ప్రత్తిపాడులో ఉన్న రాజా విగ్రహానికి కూటమి శ్రేణులతో కలిసి రాజా తనయుడు సాయి తర్షిత్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో రాజన్న యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని సాయి తర్షిత్ ప్రారంభించి పేదలకు భోజనం వడ్డించారు.అలాగే 200 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.కత్తిపూడిలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో 1500 మందికి పైగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ





సందర్భంగా యువ నాయకులు ప్రత్తిపాడు సిహెచ్సి వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని, యువ నాయకులు అంబటి బుజ్జి,నియోజకవర్గ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ బొండాడ నారాయుడు,మాజీ ఎంపీటీసీ శెట్టిబత్తుల వీరబాబు మాట్లాడుతూ పేదలకు అన్నదానం,విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ,ఉచిత మెగా వైద్య శిబిరాలు,రక్తదాన శిబిరాలు వంటి పలు సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు.రాజన్న ఆశయాలే లక్ష్యంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా నియోజకవర్గాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.రాజన్న ఆశయాలు పూర్తిగా నెరవేరాలన్నా,నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధి చెందాలన్నా సుదీర్ఘ కాలం పాటు సత్యప్రభ రాజా ఎమ్మెల్యేగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు,సిబిఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్,మాజీ సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు,ప్రత్తిపాడు సిహెచ్సి వర్కింగ్ కమిటీ వైస్ చైర్మన్ బొల్లు చిన్నోడు,ఉత్తరకంచి సర్పంచ్ మంతెన వెంకటరమణ ,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,యర్రాబత్తుల గోవిందు నాయుడు,టీడీపీ రాష్ట్ర యువత కార్యదర్శి లొండ లోవరాజు,మాజీ మండల ప్రతిపక్ష నేత మిరియాల శ్రీను,అడ్డాల త్రిమూర్తులు,నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి పోల్నాటి భగవాన్,ముప్పనబోయిన ఏసుబాబు,శెట్టిబత్తుల నాని తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీతో కళాశాల వ్యవహారాలపై సమీక్ష

తరగతి గదుల కొరత, నిర్మాణాల నిలిచిపోవడంపై ఆరా -- విద్యార్థినీలకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ



**బాపట్ల మార్చి 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని తరగతి గదులు, విద్యా నిర్వహణ, మౌలిక సదుపాయాల పరిస్థితిపై సమగ్రంగా పరిశీలించారు.కళాశాల గదులను సమీప బాలికల ఉన్నత పాఠశాల తరగతుల కోసం వినియోగిస్తున్న విషయంపై కలెక్టర్ వివరాలు కోరారు. అదనపు గదులు లేకపోవడంతో విద్యార్థినీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధికారులతో చర్చించారు. మధ్యలోనే ఆగిపోయిన అదనపు తరగతి గదుల నిర్మాణాలపై ఆరా తీసి, విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జూనియర్, డిగ్రీ కళాశాలల నిర్వహణలో సమన్వయం ఉండాలని, విద్యార్థినీలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కళాశాలలో మౌలిక వసతులను మెరుగుపరచి, గదులను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యాబోధన నాణ్యత పెంపు, ప్రాక్టికల్స్‌ను క్రమబద్ధంగా నిర్వహించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.తనిఖీ సమయంలో ఆర్డిఓ పి. గ్లోరియా, డీఈవో శ్రీనివాస్ సింగ్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసీల్దార్ షాలీమా, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బి. నాగమణి పాల్గొన్నారు.

# వెన్నా శివ ఆధ్వర్యంలో వరుపుల రాజా వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

--ఘన నివాళులు అర్పించిన వెన్నా శివ

--1500 మందికి పైగా మహా అన్నదానం

--హాజరైన నియోజకవర్గ కూటమి నాయకులు




**శంఖవరం : మార్చ్ 4 (ప్రజా జ్యోతి రిపోర్టర్)– రామరాజు:** కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడిలో దివంగత టీడీపీ నేత,ఆప్కాబ్ మాజీ వైస్ చైర్మన్ స్వర్గీయ వరుపుల రాజా 3వ వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో 1500 మందికి పైగా పేదలకు,వృద్ధులకు,బాటసారులకు,రాజన్న అభిమానులకు నాన్ వెజ్ వంటకాలతో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ముందుగా వెన్నా శివ కూటమి నాయకులతో కలిసి వరుపుల రాజా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వెన్నా శివ మీడియాతో మాట్లాడుతూ పేదవాని ఆకలి తీర్చడానికే పరితపిస్తూ అసువులు బాసిన మా ఆప్త మిత్రులు వరుపుల రాజా వర్ధంతి సందర్భంగా ఎంతో కొంతమంది పేద ప్రజల ఆకలి తీర్చడానికే అన్నదానం కార్యక్రమం చేయడం జరిగిందన్నారు.అనేక సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజల గుండెల్లో రాజా చిరస్మరణీయుడయ్యారన్నారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అడుగుజాడల్లో నడుస్తూ,రాజన్న ఆశయాలే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం అవ్వడానికి ఆయన కృషి మరువలేనిదన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో సిబిఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,శంఖవరం సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,మండల పార్టీ అధ్యక్షులు ఈగల దేవుళ్ళు,మండపం టీడీపీ నాయకులు పోలం చిన్నా,మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మీబాబు,కంచిబోయిన శ్రీను,యువ నాయకులు రౌతు శివ,కేలంగి జన,దూది సూరిబాబు,యాగా వీరబాబు,కొయ్యా రమణ,నక్కా శ్రీను,ఉత్తరకంచి మంతెన వెంకట రమణ,సుబ్బారెడ్డి సాగర్ ?

# సాగులో ఉన్న రొయ్యల గుంట మోటారు కనెక్షన్ విద్యుత్ వైర్లు తొలగించడం అన్యాయం....టి శ్రీధర్

ఆక్వా సాగు చేస్తుంటే భయభ్రాంతులకు గురి చేస్తున్నారు



ముత్తుకూరు, మార్చి 4 (ప్రజా జ్యోతి) కృష్ణపట్నం సముద్ర తీర ప్రాంతం– బకింగ్ హామ్ కెనాల్ మధ్య భూభాగాన సర్వేనెంబర్ 265లో ఉన్న భూమిలో తాము ఆక్వా సాగు చేస్తుంటే ఆయా భూమి తనదంటూ ఆనందయ్య తో పాటు ఆయన అనుచరులు భయభ్రాంతులకు గురి చేయడమే కాక సాగులో ఉన్న తన రొయ్యల గుంటకు సంబంధించిన విద్యుత్ వైర్లు, మోటార్ కనెక్షన్ తొలగించటం అన్యాయమని కృష్ణపట్నం గ్రామం కరణాల వీధికి చెందిన తొండమనాటి శ్రీధర్ అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన తన నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. కరణాల వీధి కుటుంబాలతో పాటు టిడిపి కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు. అనంతరం బాధితుడు తొండమనాటి మాట్లాడారు. తాను సాగు చేసుకుంటున్న భూమిలో రెండు రోజుల క్రితం ఆనందయ్య అనుచరులు కొంతమంది అక్రమంగా ప్రవేశించి అక్కడ ఉన్న ఆక్వా సామాగ్రిని మోటరు, విద్యుత్ వైర్ల కనెక్షన్ తొలగించి తీసుకెళ్తూ దౌర్జన్యం చేశారని దీనితోడు భయభ్రాంతులకు గురిచేసి బెదిరించినట్లు బాధితుడు టి శ్రీధర్ పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ ఉన్నతాధికారుల పరిశీలనలో భూమి ధర్మంలో ఉండగా తాత్కాలికంగా తాము సాగు చేసుకుంటూ జీవనం పొందుతున్నామని ఆయా భూములు పై ఎటువంటి సంబంధంలేని ఆనందయ్య ఇబ్బందులు పెడుతున్నాడని బాధితుడు ఆరోపించారు. న్యాయస్థానంలో కేసు నడుస్తూ ఉండగా తీర్పు రాకముందే అరాచకం చేస్తున్నారని కనీసం న్యాయస్థానానికి సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో ఆనందయ్య ఉన్నాడని ఆయన విమర్శించారు. అధికార పార్టీలో కొనసాగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కరణాల వీధి కుటుంబాలు తెలుగుదేశం పార్టీకి కంచుకోట లాంటివి అన్నారు. అధికారులు న్యాయం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో గ్రామస్తులు కే, వెంకటసుబ్బయ్య, కే, ఏడుకొండలు, కే,సుబ్రహ్మణ్యం,టి వాసు, కే సురేంద్ర,టి నారాయణ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణంపల్లె ఉరుసు నేపథ్యంలో డ్రోన్ కెమెరాలతో పోలీసుల నిఘా



**దువ్వూరు, మార్చి 04 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలో కృష్ణంపల్లె గ్రామంలో జరుగుతున్న జమాల్ వలి స్వామి ఉరుసు ఉత్సవాలుజరుగుతున్న నేపథ్యంలో కడప జిల్లా ఎస్.పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు దొంగతనాలు, చైన్ స్నాచింగ్ ల నిరోధానికి, పాత నేరస్థులను గుర్తించేందుకు అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశారు. దువ్వూరు ఎస్ఐ ధనంజయుడు ఆధ్వర్యంలో సిబ్బంది అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.

## ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం ---బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్.



**మార్చి 4 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకమని, 1000 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం లో పాల్గొని ప్రశంసించిన బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్. బుధవారం గూడూరు షాదీమాంజిల్లో మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ, పదిహేడేళ్లుగా పేద ప్రజలకు సేవ చేయడం మామూలు విషయం కాదన్నారు.ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములు చేసిన ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థపాక అధ్యక్షులు ఎండీ. మగ్దూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ గత పదిహేడేళ్లుగా పేద ప్రజలు కూడా రంజాన్ పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉన్నంతలో పేదలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు అతిధులకు శాలువాలతో సన్మానించారు. అలాగే వెయ్యిమందికి చీరలు పంపిణీ చేశారు. ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు జమాలుల్లా షేక్ మాట్లాడుతూ, పట్టణంలో ఎంతోమంది కోటీశ్వరులున్నా కొంతమందికి మాత్రమే ఆ భగవంతుడు సేవా చేసే భాగ్యం కల్పిస్తాడన్నారు. తండ్రి పేరుతో 17 ఏళ్లుగా రంజాన్ మాసంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించడం గొప్ప విషయమన్నారు. మానవ సేవే మాధవ సేవ అని ఇరుగు, పొరుగున ఉన్న పేదల కష్ట సుఖాలను పంచుకోవడం, ఆపన్నులను ఆదుకోవడం కూడా భగవంతుడికి సేవ చేయడం, ధ్యానం చేయడంతో సమానమన్నారు.

పట్టణంలో అన్నదాన కార్యక్రమాన్ని మొదటగా ప్రారంభించినది మగ్ధూమ్ భాయ్ అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని నేడు పట్టణంలో ఎంతోమంది అన్నదానం కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు ఎల్వీ. సుబ్బయ్య, మైనారిటీ నాయకులు షేక్ కాలేషా, షబ్బీర్, మాట్లాడుతూ ట్రస్ట్ తరపున మగ్దూమ్ భాయ్ కేవలం అన్నదాన కార్యక్రమాలు, చీరల పంపిణి కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకుండా అంగన్వాడీ స్కూల్స్, ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా సామాగ్రి, బ్యాగులు, ఫ్యాన్లు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలను నిర్వహించారని, ఎంఎఫ్ ట్రస్ట్ సేవల్లో మగ్దూమ్ భాయ్ సతీమణితోపాటు ఇద్దరు కుమారుల కష్టం కూడా దాగి ఉందన్నారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మగ్దూమ్, గౌరవ అధ్యక్షురాలు ఫరీన, నాసిన భాస్కర్ గౌడ్, జమాలుల్లా,ఎల్ వి సుబ్బయ్య, సుధీర్, షేక్ షబ్బీర్,యస్దాని,జహీర్,బాబు, అర్షద్, సయ్యద్ అల్తాఫ్, ఇబ్రహీం,గయాజ్, కరిముల్లా మస్తాన్ సాహెబ్, అబ్దుల్లా, ఆసిఫ్ సందాని, మస్తాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన వృద్ధురాలు



**మార్చి 4 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** తన కుమారుడి నుంచి తన ఇంటిని తనకు ఇప్పించి సమస్య పరిష్కరించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ను స్వయంగా కలిసి వృద్ధురాలు రమాజ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.కావలికి చెందిన రమాజ్యోతి అనే వృద్ధురాలు గత సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చి జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆ సమయంలో జిల్లా కలెక్టర్ సీఎం సమీక్ష సమావేశానికి విజయవాడకు వెళ్లి వున్నందున బుధవారం కలెక్టర్ ను వారి చాంబర్లో స్వయంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.చిరకాలంగా ఎదురుచూస్తున్న సమస్య ఒక్క అర్జీతో పరిష్కారమవడంతో వృద్ధురాలి ఆనందానికి అవధులు లేకపోయాయి. కలెక్టర్ తో తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని, ప్రభుత్వం పరంగా అన్ని విధాల అండగా ఉంటామని ఆమెకు భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట డిఆర్వో విజయ్ కుమార్ వున్నారు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులకు జనసేన నాయకుల సన్మానం



**బాపట్ల మార్చి 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల తహశీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు గౌతమ్ రాజు మరియు సీతారాం లను బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో కమిషన్ సభ్యులకు పూలమాలలు వేసి, తుషాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లాలో ఎస్సీ వర్గాల సంక్షేమం, వారికి ప్రభుత్వ పథకాల అమలు, ఎదురవుతున్న సమస్యలపై సభ్యులతో చర్చించినట్లు తెలిపారు.రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు తమ పర్యటనలో భాగంగా ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఎస్సీ వర్గాల అభివృద్ధి, హక్కుల పరిరక్షణలో కమిషన్ కట్టుబడి పనిచేస్తుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు చార్వాక తదితరులు పాల్గొన్నారు

## ప్రత్తిపాడులో ఘనంగా కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





### --సంఘ్ జెండా ఆవిష్కరణ
### --జిల్లా అధ్యక్షులు రాసంశెట్టి రాజా ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం
### --రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి విన్నపం

**కాకినాడ జిల్లా మార్చ్ 4 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** ప్రత్తిపాడు మునిసిబు వారి రామాలయ ఆవరణలో బుధవారం ఉదయం భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం జరిగింది.ముందుగా సంఘ్ జెండాను గ్రామ ఎంపిటిసి సీంద్రిపు భాస్కరరావు ఆవిష్కరించారు.అనంతరం రైతు ఆరాధ్య దైవం భగవాన్ బలరాముల స్వామి వారు,భారత మాత,కిసాన్ సంఘ్ వ్యవస్థాపకులు సర్ దత్తోపంత్ ఠేంగ్డీజీల చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య వక్తగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యల్లపు సూర్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల రవాణా చేసుకొనే వాహనాలకు నిబంధనలలో కొన్ని వెలుసుబాటు కల్పించాలని,రైతులు అన్ని నిబంధనలు పాటించాలి అంటే వారికి ఆర్థిక స్థోమత సరిపోదు అని,ఒక టు వీలర్ మోటార్ వెహికల్ పై మహిళలను తీసుకువెళ్ళే సమయంలో ఎటువంటి వెలుసుబాటు ఉందో అదే విధంగా రైతు ఉత్పత్తులకు కూడా వర్తించేలా చూడాలని కర్నూలు జిల్లాలో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం అని ఇటువంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వానికి విన్నవించారు.జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంఘ్ ను 1979లో రాజస్థాన్ రాష్ట్రంలో కోటా అనే పట్టణంలో ప్రారంభించారని,ప్రస్తుతం ఇది భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లో విస్తరించి దేశంలోనే రాజకీయాలకు అతీతంగా పనిచేసే అతిపెద్ద రైతు సంఘం అని ఇది నిరంతరం రైతుల శ్రేయస్సు కోరి పని చేస్తున్న సంఘం అని,దీనిలో రైతులు,రైతేతరులు అనగా అందరు సభ్యులుగా చేరవచ్చని మూడు సంవత్సరాలకు 10 రూపాయలు చెల్లించి సభ్యులుగా చేరవచ్చని ఆవిధంగా చేరి బి కె ఎస్ ను బలోపేతం చేయాలని రైతులను ఉద్దేశించి కోరారు.ఈ ఆవిర్భావ దినోత్సవం ఈ రోజు నుండి 15 రోజుల పాటు జరుగుతాయని జిల్లాలో అన్ని గ్రామాల్లో జరిగేలా చూడాలని సభ్యులను కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు నీలగిరి చిట్టిబాబు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి పనులను రైతుల పంటకాలువలు చేయాలని,చెరువులలో తీసిన మట్టి మళ్లీ చెరువుల్లోనే వేడం వలన ప్రయోజనం లేదని ఆ మట్టిని రైతుల పొలాలకు తోలుకునే అవకాశం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా నాలుగు దశాబ్దాలకు పైగా గో సేవలో తరిస్తున్న యర్రవరం గ్రామానికి చెందిన గో సేవకులు తోట మహేశ్వరరావును ఘనంగా సన్మానించారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పెదిరెడ్ల గంగారావు,దిడ్డి రమణ,మదినే బాబ్జి,నామసాని నాగేశ్వరరావు,మదినే తాతారావు తదితరులు పాల్గొన్నారు.





**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 4::** ఒడిస్సా రాష్ట్రం చిత్ర కొండ ప్రాంతానికి చెందిన గణపతికి రాజస్థాన్ రాష్ట్రం నకు చెందిన హవా సింగ్ అనే టాక్సీ డ్రైవరుకు గతంలో సదరు గణపతి రాజస్థాన్ వెళ్ళినప్పుడు, వారి ఇద్దరికీ ఏర్పడిన పరిచయం తో సదరు టాక్సీ డ్రైవరు అయిన హవా సింగ్ తో గణపతి గంజాయి వ్యాపారం చేస్తే ఎక్కువ డబ్బులు సంపాదించ వచ్చు అని చెప్పగా, హవా సింగ్ అత్మాశపడి పలు మార్లు రాజస్థాన్ నుంచి ఆంధ్ర ప్రదేశ్ రాజమండ్రి వచ్చి గణపతి వద్ద గంజాయి కొనుగోలు చేసి, ఆ గంజాయి ని రాజస్థాన్ తీసుకుని వెళ్ళి అక్కడ చిన్న చిన్న ప్యాకెట్స్ అమ్ముకుని డబ్బు సంపాదించే వాడు అదే విదంగా ఈ సారి కూడా అతనికి పరిచయం వున్న పవన్ కుమార్ యాదవ్ కు గంజాయి ని అమ్మితే ఎక్కువ దబ్బులు వస్తాయి అని చెప్పగా, అతను కూడా అత్యాశతో హవా సింగ్ తో పాటుగా గంజాయి కోసం రాజమండ్రి వచ్చి గణపతి కి ఫోన్ చేయగా సదరు గణపతి కత్తుల ప్రతాప్ రెడ్డి, కొండల శ్రీ కృష్ణ రెడ్డి. అనువారిని సదరు రాజస్థాన్ వ్యక్తుల దగ్గరకి పంపి, వారిని తీసుకుని గోకవరం శివారు కింగ్స్ ధాబా ప్రక్కన వున్న ఖాళీ లే అవుట్ సంధు దగ్గర దింపి వారిని గంజాయి తెచ్చే వరకు అక్కడ వుండమని, వారి కారు లో కత్తుల ప్రతాప్ రెడ్డి, కొండల శ్రీ కృష్ణ రెడ్డి ఇద్దరు చిత్ర కొండ వెళ్ళి గణపతి కి కారు ఇవ్వగా కారులో 2 మూటలు గంజాయి పెట్టి వాటిని గోకవరం శివారు ఉన్న హవా సింగ్ మరియు అతని మిత్రునికి ఇమ్మని కత్తుల ప్రతాప్ రెడ్డి, కొండల శ్రీ కృష్ణ రెడ్డి లను పంపగా వారు ఆ కారు పై చిత్ర కొండ నుంచి గోకవరం గ్రామ శివారు గంగలమ్మతల్లి గుడి తల్లి దగ్గరలో గఫల ఖాళీ లే అవుట్ సంధు దగ్గర గంజాయి తో వున్న కారును హవా సింగ్ మరియు అతని మిత్రునికి అప్పగిస్తుండగా పోలీస్ వారు పట్టుకుని వారి వద్ద నుండి 59 కేజీల గంజాయిని, మారుతి సుజుకి స్విఫ్ట్ కారుని స్వాధీన పరుచుకుని దొరికిన నలుగురు మరియు పరారీ లో వున్న ఇద్దరు (వంగి శ్రీధర్ గణపతి) అను వారి పై కేసు నమోదు చేసారు.

## ధైర్యమే ఆయుధం -- విద్యార్థినీలకు రక్షణ నైపుణ్యాల బోధన



**బాపట్ల మార్చి 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
అంతర్జాతీయ మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని బపట్ల జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు ప్రత్యేక ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో బాలికలు, మహిళలు తమను తాము రక్షించుకునే సామర్థ్యం కలిగి ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఆపద సమయంలో భయపడకుండా, ఆత్మవిశ్వాసంతో వ్యవహరించడం ఎంత ముఖ్యమో వివరించారు. దుండగుల నుండి ఎలా తప్పించుకోవాలి, శారీరక దాడులను ఎలా ఎదుర్కోవాలి వంటి అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా సెల్ఫ్ డిఫెన్స్ మెళకువలను విద్యార్థినీలకు తెలియజేశారు.అలాగే వేధింపులు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 'శక్తి' యాప్ వినియోగించడం లేదా డయల్ 112 కు కాల్ చేసి వెంటనే పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా విద్యార్థినీల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని అధికారులు పేర్కొన్నారు.మహిళల భద్రతకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేస్తూ, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రభుత్వం--ప్రజల మధ్య వారధిగా మీడియా పని చేయాలి-

---- కలెక్టర్ హిమాన్షు శుక్ల



మార్చి 4: నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):
ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తూ సమాజాభివృద్ధిలో మీడియా కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు.బుధవారం కలెక్టర్ వారి చాంబర్లో జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన మీడియా అక్రిడేషన్ కార్డులను కలెక్టర్ అందజేశారు. 2026--2027 సంవత్సరాలకు సంబంధించి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశంలో మొదటి విడతగా ఆమోదించిన కార్డులను సమాచార శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో మీడియా మిత్రులు నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన అక్రిడేషన్ కార్డులను అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, డివిజనల్ పీఆర్వోలు రవికుమార్, రవీంద్రబాబు పాల్గొన్నారు.



# రామ్ చరణ్ పెద్ది మూవీ.. 24 గంటల్లోనే రికార్డ్

రామ్ చరణ్ హీరోగా వస్తోన్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు దర్శకత్వంలో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన చికిరి చికిరి సాంగ్ ఆడియన్స్‌ను ఓ ఊపు ఊపేసింది. వ్యూస్ పరంగా రికార్డ్ స్థాయిలో దూసుకెళ్లింది. తాజాగా రిలీజైన రైరై రారా అంటూ సాగే సాంగ్ సైతం సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఈ పాట రిలీజైన కొన్ని గంటల్లోనే అత్యధిక వ్యూస్‌తో దూసుకెళ్తోంది. ఈ సాంగ్ విడుదలైన 24 గంటల్లోనే 31 మిలియన్ల వ్యూస్, 5లక్షల 30వేల లైక్స్‌ను సొంతం చేసుకుంది. కాగా.. ఈ పాటకు అనంత శ్రీరామ్ లిరిక్స్ అందించగా.. ఏఆర్ రెహమాన్ పాడారు. ఈ మోటివేషనల్ సాంగ్‌ను రెహమాన్ కంపోజ్ చేశారు. ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామా ఏప్రిల్ 30న థియేటర్లలో సందడి చేయనుంది.



# మనుషుల కంటే అడవే నయం

సినిమా షూటింగ్‌లు, గ్లామర్ మెరుపులు, వందల మంది మనుషుల మధ్య బిజీగా గడిపే నటి మాళవిక మోహనన్‌లో ఒక అద్భుతమైన వైల్డ్‌లైఫ్ ఫోటోగ్రాఫర్ దాగి ఉన్నారు.తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె జంతువుల పట్ల తనకున్న ప్రేమను పంచుకున్నారు. జపాన్‌కు చెందిన 'పంచ్' అనే బేబీ కోతిని దాని తల్లి వదిలేసిన ఉదంతం తనను ఎంతగానో కదిలించిందని ఆమె పేర్కొన్నారు. వన్యప్రాణుల ఫోటోగ్రఫీ అంటే కేవలం కెమెరా పట్టుకుని వెళ్లడం కాదు, అది ఒక తపస్సు అని మాళవిక అన్నారు. "అడవిలోకి వెళ్లినప్పుడు మనం అక్కడ అతిథులం మాత్రమే, ఆక్రమణదారులం కాదు. జంతువుల దగ్గరకు వెళ్లేటప్పుడు మనకు ఏదో హక్కు ఉన్నట్లు ప్రవర్తించకూడదు. వాటిని గౌరవించాలి. అడవి మనకు నేర్పే అతిపెద్ద పాఠం ఓపిక . ఒక్కోసారి 12 గంటలు వేచి చూసినా ఏ జంతువు కనిపించకపోవచ్చు,

# వ్యూస్ కోసం ఎంతకైనా తెగిస్తారా?



గతేడాది విడుదలైన రణవీర్ సింగ్ సినిమా 'ధురంధర్'లో అయేషా ఖాన్, క్రిస్టల్ డిసౌజా కలిసి ఒక హిట్ సాంగ్‌లో మెరిశారు. కరాచీ వెడ్డింగ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ పాట షూటింగ్ సమయంలో తనకు పీరియడ్స్ ఉన్నాయని, ఆ నొప్పిని భరిస్తూనే చాలా కష్టపడి డ్యాన్స్ చేశానని అయేషా గతంలో ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే, ఆమె చేసిన ఈ వ్యాఖ్యలను కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో మీమ్స్ చేస్తూ ఎగతాళి చేశారు. తాజాగా, ఈ విషయంపై అయేషా స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. "ప్రస్తుత రోజుల్లో ప్రతి విషయాన్ని జోక్ చేయడం, డార్క్ హ్యూమర్ పేరిట నవ్వుకోవడం ఒక ఫ్యాషన్ అయిపోయింది. అన్నిటికీ నవ్వడం మంచిది కాదు. పీరియడ్స్ అనేది ప్రతి నెల మహిళలకు వచ్చే సహజమైన ప్రక్రియ. ఆ సమయంలో కూడా మేము ఎన్నో పనులు చేస్తుంటాం. నాకు అది పెద్ద విషయంగా అనిపించలేదు కాబట్టే ఇంటర్వ్యూలో మామూలుగా చెప్పాను. కానీ వారం రోజుల తర్వాత చూస్తే నా కామెంట్ ఒక నేషనల్ జోక్ అయిపోయింది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ జోకులన్నీ మగవాళ్లే వేసి ఉంటారని ఆమె అభిప్రాయపడ్డారు. "మనం మన కొడుకులకు, అన్నదమ్ములకు ఈ విషయాల గురించి అవగాహన కల్పించాలి. 'ఆదిత్య ధర్ పీక్ డీటెయిలింగ్ ఇచ్చారు' అంటూ నా పీరియడ్స్ మీద జోకులు వేయడం చాలా దారుణం. కానీ నేను సిగ్గుపడటం లేదు. పీరియడ్స్ టైమ్‌లో అంత కష్టపడి డ్యాన్స్ చేసినందుకు నేను గర్వపడుతున్నాను.




# క్రేజీ కళ్యాణం: 'సూపర్ మ్యాన్' బాలరాజుగా తరుణ్ భాస్కర్ సందడి!

ఒకవైపు మెగాఫోన్ పట్టి సినిమాలు తెరకెక్కిస్తునే మరోవైపు వరుస సినిమాలు చేసుకుంటుపోతున్నాడు టాలీవుడ్ యువ దర్శకుడు తరుణ్ భాస్కర్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'క్రేజీ కళ్యాణం' హోలీ పండుగను పురస్కరించుకుని ఈ చిత్రం నుంచి చిత్ర బృందం ప్రేక్షకులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమా నుండి టాలెంటెడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేస్తూ, ఆయన పోషిస్తున్న 'బాలరాజు' పాత్రను పరిచయం చేశారు. ఈ పోస్టర్‌లో తరుణ్ భాస్కర్ 'సూపర్ మ్యాన్' గెటప్‌లో కనిపిస్తూ సందడి చేస్తుండగా, సినిమాలో ఆయన క్యారెక్టర్ ఎంత ఫన్నీగా మరియు ఎనర్జిటిక్‌గా ఉండబోతుందో క్లియర్ హింట్ ఇచ్చారు. తెలంగాణ రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో తరుణ్ భాస్కర్ మార్క్ కామెడీ మరియు డైలాగ్ డెలివరీ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. యారో సినిమాస్ పతాకంపై బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి బద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌లో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సీనియర్ నటుడు నరేష్ వీకే, అఖిల్ రాజ్ ఉద్దెమారి, చైతన్య రావు ఇతర ముఖ్య పాత్రల్లో మెరుస్తున్నారు. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ దూపాటి కెమెరా బాధ్యతలు, శ్రవణ్ కటికనేని ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పెళ్లి చుట్టూ తిరిగే ఒక ఫుల్ లెంగ్త్ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. తరుణ్ భాస్కర్ మేనరిజమ్స్ మరియు అనుపమ పరమేశ్వరన్ గ్లామర్ తోడవడంతో 'క్రేజీ కళ్యాణం'పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఈ కథ వెనుకున్న ఆలోచన అదే



వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రం 'సరస్వతి'.హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో క్యురియాసిటీ పెంచింది. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్‌లో విడుదల కానుండగా.. నిర్మాత పూజా శరత్ కుమార్ సినిమా విశేషాలు పంచుకున్నారు. 'సరస్వతి మంచి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, ట్విస్టులు ఉన్న వన్ ప్యాకేజ్ పటాక.మీరందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. రెండు గంటల సినిమాని ఎంత గ్రిప్పింగా చేయాలో అంత అద్భుతంగా తీర్చిదిద్దాం. వరలక్ష్మి మంచి విజన్‌తో ప్రియమణి క్యారెక్టర్‌ని డిజైన్ చేసింది. ఆ క్యారెక్టర్‌కి ప్రియమణి పర్ఫెక్ట్ యాప్ట్.చాలా మంచి పెర్ఫార్మన్స్ ఇచ్చారు. సరస్వతి క్రైమ్ థ్రిల్లర్. చాలా మంచి సోషల్ మెసేజ్ ఉంది. ఈ ట్రైలర్‌లో ప్రతి అమ్మాయి సరస్వతి లాగా ఉండదు సమయం వస్తే కాళీలా మారుతుంది అనే ఒక డైలాగ్ ఉంది. ఈ కథ వెనుక ఉన్న ఆలోచన అదే. ఒక స్ట్రాంగ్ విమెన్ క్యారెక్టర్ ఇందులో చూస్తారు. చాలా బలమైన కథ ఇది. సినిమా చూస్తున్నప్పుడు ఆడియన్స్ కథకి చాలా కనెక్ట్ అవుతారు' అని చెప్పుకొచ్చారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,